



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ






| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 267 | ది. 1-1-2026 | గురువారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 267 | Date : 1-1-2026 | Thursday | Pages : 8 | Rs.1/- |


## "పియం శ్రీ పథకం" పై రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాలి : ప్రధానమంత్రి నరేంద్ర మోడి



**న్యూఢిల్లీ,డిసెంబర్ 31 (వార్తాప్రభ) :** పియం శ్రీ(ప్రధానమంత్రి స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా)పథకాన్ని విజయవంతంగా అమలు చేయడం ద్వారా విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడి రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించారు. వివిధ జాతీయ ప్రాజెక్టులు,పియం శ్రీ తదితర అంశాలకు సంబంధించి బుధవారం ఢిల్లీ నుండి వివిధ రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులతో ప్రగతికి సంబంధించి 50వ వీడియో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా పియం శ్రీ పథకం గురించి ప్రధాని మోడి మాట్లాడుతూ కేంద్ర ప్రాయోజిత పథకమైన పియం శ్రీ ని విజయవంతంగా అమలు చేయడం ద్వారా పాఠశాలలను ఆధునికీకరించి, నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ 2020 (ఎన్.ఈ.పి.2020)కి అనుగుణంగా నమూనా పాఠశాలలుగా తీర్చిదిద్దడమే దీని ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. దీని కింద పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు,నాణ్యమైన విద్యను అందించడంపై దృష్టి సారించడం జరుగుతుందన్నారు.ముఖ్యంగా ప్రాథమిక విద్యలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడం,ఆధునిక వసతులు కల్పించడం ముఖ్య లక్ష్యంగా పేర్కొన్నారు.ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వం 60 ,రాష్ట్ర ప్రభుత్వం 40 నిధులు సమకూర్చడం జరుగుతోందన్నారు. దేశవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలను ఎంపిక చేసి అభివృద్ధి చేయడంతో విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం,డిజిటల్ విద్య, మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని తెలిపారు.అదే విధంగా నాణ్యమైన విద్య అందించడం ఎన్.ఈ.పి.-2020 (జాతీయ విద్యా విధానం) అమలులో భాగంగా విద్యార్థుల్లో సృజనాత్మకత, నైపుణ్యాలు పెంపొందించడం జరుగుతుందని ప్రధానమంత్రి మోడి స్పష్టం చేశారు.డిజిటల్ మరియు గ్రీన్ స్కూల్స్ అభివృద్ధి స్మార్ట్ క్లాసులు, డిజిటల్ ల్యాబ్స్ ఆధునిక సైన్స్ ల్యాబ్స్, లైబ్రరీలు, క్రీడలు, ఆర్ట్స్,వోకేషనల్ ఎడ్యుకేషన్ ను మెరుగు పర్చడం జరుగుతుందన్నారు.







## రాష్ట్ర ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు: సీఎం చంద్రబాబు



**అమరావతి,డిసెంబర్ 31 (వార్తాప్రభ) :** నూతన సంవత్సరం సందర్భంగా పేదల ఇళ్లల్లో సంతోషం నింపేందుకు ఒకరోజు ముందుగానే పింఛన్లు ఇవ్వాలనే ప్రభుత్వ ఆలోచనను చక్కగా అమలు చేశారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కొనియాడారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల ద్వారా ఆర్థిక భరోసా ఇవ్వాలనేదే ప్రభుత్వ సంకల్పమని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రభుత్వ అధికారులకు, గ్రామ సచివాలయ సిబ్బందికి, గ్రామస్థాయి ఉద్యోగులకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభినందనలు తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా పేదల ఇళ్లల్లో సంతోషం నింపేందుకు ఒకరోజు ముందుగానే పింఛన్లు ఇవ్వాలనే ప్రభుత్వ ఆలోచనను చక్కగా అమలు చేశారని ఆయన కొనియాడారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల ద్వారా ఆర్థిక భరోసా ఇవ్వాలనేదే ప్రభుత్వ సంకల్పమని పేర్కొన్నారు.

## 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, కలంకౌంటర్ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రైజింగ్ విజన్ 2047 లక్ష్య సాధన దిశగా పయనిస్తున్నట్లు పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. కొత్త ఏడాది ప్రతి కుటుంబం ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. 2026 సంవత్సరంలో అభివృద్ధి, ప్రజా సంక్షేమంలో తెలంగాణ వేగవంత మైన పురోగతిని సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 2026 నూతన సంవత్సర వేడుకలకు హైదరాబాద్ నగరం ముస్తాబైంది. నగరంలో వివిధ ప్రాంతాల్లో కొత్త సంవత్సర వేడుకలు ప్రారంభమయ్యాయి. అర్ధరాత్రి 12 గంటల వరకు వినోద కార్యక్రమాలు నిర్వహించి 2026 సంవత్సరం రాగానే పరస్పరం శుభాకాంక్షలు చెప్పుకుంటారు.


















# తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే ఊపిరి -ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాదు

-ఉత్తమ కార్యకర్తలకు ప్రశంసాపత్రాలు అందజేత





**మైలవరం,డిసెంబర్ 31 (వార్తాప్రభ) :** తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే ఊపిరి అని, సుపరిపాలలో తొలి అడుగు కార్యక్రమంలో చేసిన విశేష కృషిని గుర్తిస్తూ తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ ఉత్తమ కార్యకర్తలకు ప్రశంసా పత్రాలను మంజూరు చేశారని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ వెల్లడించారు. మైలవరం పట్టణంలో ని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఉత్తమ కార్యకర్తలుగా ఎంపికైన 21 మందికి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు బుధవారం ప్రశంసాపత్రాలు అందజేశారు. తెలుగుదేశం పార్టీలో క్షేత్రస్థాయిలో చేసిన కృషిని అభినందిస్తూ భవిష్యత్తులో కూడా ఇలాగే ప్రజాసేవలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. సుపరిపాలలో తొలి అడుగు కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ తెలుగు యువత నేత లంక లితీష్ అరుదైన ఘనత సాధించారు. ఈ కార్యక్రమానికి యూనిట్ ఇంచార్జిగా ఉన్న లితీష్ తన పరిధిలోని 6 బూత్ లలో ఉత్తమ కార్యకర్తల ప్రశంసా పత్రాలు సాధించారు. రాష్ట్రంలోనే ఈ అరుదైన ఘనత సాధించిన యూనిట్ ఇంచార్జిగా రికార్డు నెలకొల్పారు. లితీష్ కి కూడా మంత్రి నారా లోకేష్ ప్రశంసాపత్రాన్ని ప్రత్యేకంగా పంపించగా, ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు అందజేశారు. పార్టీలో కష్టానికి తగిన గుర్తింపు లభించిందని పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో మరింత విస్తృతంగా సేవలు అందించి తెలుగుదేశం పార్టీని తిరుగులేని శక్తిగా మార్చాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని లంక లితీష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేకు ను ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ కట్ చేసి అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన ఏడాదిలో కూడా మరిన్ని శుభాలు అందరికీ కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ పంపిణీ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు రాయల సుబ్బారావు



**విస్సన్నపేట,డిసెంబర్ 31 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో పింఛన్ పంపిణీ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాయల సుబ్బారావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు కొంగల శ్రీనివాసరావు, విశ్రాంత ఉపాధ్యాయులు కే దేవదాస్ గాంధీ, కూటమి పార్టీల సభ్యులు పాల్గొన్నారు.

## పేదలకు చీరలు పంపిణీ చేసిన వైసిపి ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి తానంకి రాంబాబు



**విస్సన్నపేట,డిసెంబర్ 31 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో నరసాపురం గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి తానంకి రాంబాబు పేదలకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎక్కడ ఆడపడుచులు గౌరవించబడతారో అక్కడ సుఖసంతోషాలు ఆరోగ్యం ఆనందం ఆహ్లాదకరమైన వాతావరణం ఉంటుందని ఆయన చెప్పారు. రాబోయే గ్రామపంచాయతీ మండల ప్రజా పరిషత్ జిల్లా పరిషత్ ఎన్నికల విజయానికి రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం చేస్తానని ఆయన తెలియజేశారు.

## తెలుగు సంవత్సరాది సాంప్రదాయాలతోపాటు ఆంగ్ల సంవత్సరం నాగరికతను గౌరవిస్తున్నాం

- కె.వి.ఆర్ కరస్పాండెంట్ కె.వి.ఆర్



**విస్సన్నపేట,డిసెంబర్ 31 (వార్తాప్రభ) :** తెలుగు సంవత్సరాది సంస్కృతి సాంప్రదాయాలతో పాటు ఆంగ్ల సంవత్సర నాగరికతను కూడా మన తెలుగు వాళ్ళు అనాదిగా ఆచరించడం జరుగుతుందని కె.వి.ఆర్ ఒకేషనల్ అండ్ జూనియర్ కాలేజీ కరస్పాండెంట్ కెవిఆర్ తెలియజేశారు. ఆంగ్ల నూతన సంవత్సర సందర్భంగా ఆయన కేక్ కట్ చేసే అందరికి పంపిణీ చేశారు. ఆంగ్ల సంవత్సరం చరిత్ర అంటే గ్రేగోరియన్ క్యాలెండర్ జనవరి 1 నుండి కొత్త సంవత్సరంగా గుర్తించడం జరిగిందని ఇంగ్లాండ్ చరిత్రలో ముఖ్యమైన సంవత్సరాలు మరియు ఆంగ్లభాష పరిణామం ముఖ్యంగా ఇంగ్లాండ్ 17 52 వరకు జనవరి ఒకటో తేదీని కొత్త సంవత్సరం కాదు గుర్తించలేదని అంతకుముందు మార్చి 25 తేదీతో కొత్త సంవత్సరం అక్కడ ప్రారంభమయ్యేది అని చెప్పారు. పాత సాంప్రదాయం రోమన్లు వెళ్లిపోయిన తర్వాత ఆంగ్లో సెక్సాన్స్ కాలంలో కొత్త సంవత్సరం డిసెంబర్ 25 క్రిస్మస్ పర్వదినాన( లేడీ డే ) తో ప్రారంభమయ్యేదనే 15 82 సంవత్సరంలో గ్రే గోరియస్ ప్రవేశపెట్టిన ఈ క్యాలెండర్ జనవరి 21న కొత్త సంవత్సరంగా గుర్తించిందని ఆనాటి నుండి ఈనాటి వరకు ఆంగ్ల సంవత్సరాన్ని జరుపుకుంటున్నామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## కోట్లాది రుపాయలున్నా ఒక్కొక్కటి కనుమరుగవుతున్న సంస్కృత కళాశాలలు పట్టించుకోని ఉన్నత విద్యా శాఖ

- తెలుగు బాషా పండితులు, జర్నలిస్ట్ నిమ్మరాజు






**గుంటూరు, డిసెంబర్ 31 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో సుదీర్ఘ చరిత్ర కలిగి ఎందరెందరో మహా పండితులను అందించిన సంస్కృత కళాశాలలు ప్రస్తుతం ఎవడికి పుట్టిన బిడ్డరా వెక్కెక్కి ఏడుస్తున్న చందంగా మారుతున్నాయని తిమ్మసముద్రం శ్రీ గోరంట్ల వెంకన్న కళాశాల విద్యార్థి సంఘ పూర్వ అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతిరావు ఆవేదన వ్యక్తం చేశారు. 1978 వరకు బాషా ప్రవీణ (తెలుగు), విద్యా ప్రవీణ (సంస్కృతం) కోర్సులుండగా ఆ తర్వాత నుంచి బి ఎ ఓ ఎల్ తెలుగు సంస్కృత కోర్సులు తొలి రెండేళ్ల లో ఇంగ్లీషు. సోషల్, ఆపై సోషల్ స్థానం లో ఏ ఐ టెక్నాలజీ కోర్సు చేర్చటం జరిగింది. తొలిగా 1886 లో నెల్లూరు లో వేద - సంస్కృత కళాశాలను అనీ బిసెంట్ ప్రారంభించగా ...ప్రస్తుతం వందల కోట్లు ఆస్తులున్నా అధ్యాపకుల కొరతతో 2019 లో మూత పడింది. తొలుత ఉమ్మడి రాష్ట్రంలో 60 కళాశాలలు ఉంటే ఏపీ లో 50 కళాశాలలు నడిచేవి. అలాంటిది ప్రస్తుతం కేవలం మూడే మూడు తిమ్మసముద్రం, కోవూరు జిల్లెళ్ళమూడి కళాశాలలు నిన్నా మొన్నటి వరకు ఎయిడెడ్ గా పనిచేస్తూ వచ్చాయి, ప్రస్తుతం రాష్ట్రం లో ఒక్క పెర్మనెంట్ లెక్చరర్ కూడా లేరు, కొత్త నియామకాలు లేవు, విజయనగరం లో ప్రభుత్వం, తిరుపతి లో టీ టీ డి నడుపుతున్నది. 287 ఎకరాల మాగాణి భూములు కల్గిన ట్రస్ట్ తొలి నుంచి దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో నడుస్తూ వస్తున్న శ్రీ గోరంట్ల వెంకన్న కళాశాల ఈసురోమంటున్నది. రెండేళ్లుగా తెలుగు కోర్సు లేదు 80 మంది ఆడపిల్లలు ఉంటే సరైన హాస్టల్ వసతి లేరు. దీంతో పిల్లలు చేరుతున్నారు అర్థాంతరంగా వెళ్లిపోతున్నారు. కేవలం సౌకర్యాల లేమి, దీనికి తోడు అధ్యాపకుల కొరత...ప్రస్తుతం ఐదుగురు కాంట్రాక్ట్ లెక్చరర్స్ మాత్రమే ఉన్నారు. మరో నలుగురు పార్ట్ టైమ్ వారిని నియమించడానికి ఈ ఓ మేన మేషాలు లెక్కిస్తున్నారు. పిల్లల్లకు భోజన ఖర్చులు కంటే అధికారులు, సిబ్బంది జీత భత్య వారి ఖర్చులే అధికమంటున్నారు. ఆలయాల జీర్ణోద్ధరణ కై ఒక్కో నియోజకవర్గానికి కనీసం రూ పది కోట్లు ఖర్చు చేస్తున్న ప్రభుత్వం ఈ కళాశాలను ఎందుకు పట్టించుకోవటం లేదు. కేవలం ఏడు ఎకరాల భూమి కలిగిన జిల్లెళ్ళమూడి సంస్కృత కళాశాల రెండు కోర్సుల లో జాతీయ స్థాయిలో 6 నాక్ అక్రెడిటేషన్ ఇతర గుర్తింపులు పొందాయి. కనీస సౌకర్యాలకు కొరత లేదు. గుంటూరు శారదా నికేతన్ కళాశాల ఇటీవలే దేవాదాయ శాఖ పరిధి నుంచి ప్రభుత్వ పరిధిలోకి వెళ్లింది. తెలుగు కోర్సు ఒక్కటే ఉంది. సంస్కృత కళాశాలలంటే మహా పండితులు ఏలూరుపాటి అనంత రామయ్య, చెరువు సత్యనారాయణ శాస్త్రి. శ్రీ కృష్ణ భగవాన్, బేతవోలు రామబ్రహ్మం, మైలవరపు శ్రీనివాసరావు, తాడేపల్లి పతంజలి, వొలుకుల శివశంకర్, రాంపిళ్ళ సోమయాజులు, శ్రీమతి నందమూరి లక్ష్మీ పార్వతి, కత్తి పద్మారావు, తాళ్లూరి ఆంజనేయులు, ఆర్ రామకోటేశ్వర శర్మ ఇలా ఎందరెందరో గుర్తుకువచ్చేవారు. అలాగే అష్టావధానాలు, శతావాదానులుగా మరెందరో ఉన్నతికెక్కారని ఏది ఏమైన ప్రభుత్వం కళ్ళు తెరిచి ఈ మూడు సంస్కృత కళాశాలల అభివృద్ధి కి తోడ్పడాలని నిమ్మరాజు కోరారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో ఆంగ్ల సంవత్సర సంబరాలు



**విస్సన్నపేట,డిసెంబర్ 31 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో నాలుగవ వార్డు పద్మశాలి స్టేట్ నందు ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ తో పాటు తెలుగు తమ్ముళ్లు కేక్ పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో నూతన సంవత్సర కానుకగా డిసెంబర్ 31 ముందస్తు పింఛన్ల పంపిణీ చేయాల్సిందిగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు రావడంతో ఎంపీడీవో చిన్న రాట్నాలు ప్రత్యక్ష పర్యవేక్షణలో సచివాలయ ఉద్యోగులు మరియు మండల పరిధిలో వివిధ శాఖల ఉద్యోగుల సహాయ సహకారాలతో పింఛన్ పంపిణీ కార్యక్రమం జరిగింది. టిడిపి యువ నాయకులు మురుగుల ప్రసాద్, తెలుగు మహిళ మండల అధ్యక్షురాలు సంబారు నాగలక్ష్మి, వేమన నవీన్ తదితరులు పెన్షన్ దారుల మధ్య ముందస్తు నూతన సంవత్సర కేక్ కటింగ్ కార్యక్రమాలు నిర్వహించి కేకు తోపాటు పింఛను అందించారు.

## నాలుగవ తరగతి ఉద్యోగులకు యూనిఫామ్ పంపిణీ



**కాకినాడ,డిసెంబర్ 31 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమకూర్చిన యూనిఫామ్ లను నాలుగో తరగతి ఉద్యోగులకు కాకినాడ ఆర్డీవో శ్రీపాద మల్లిబాబు పంపిణీ చేశారు. కాకినాడ డివిజన్ అధికారి కాకినాడ డివిజన్ లో అన్ని మండలాలలోని అటెండర్ లకు యూనిఫాం ఇచ్చారు. వారికి ధన్యవాదాలు తెలియపరుస్తున్న క్లాస్ ఫోర్ ఎంప్లాయిస్ జిల్లా ప్రెసిడెంట్ సవరపు చిన్న పాపారావు శుభాకాంక్షలు తెలిపారు

## చిల్లంగి వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఘనంగా ముక్కోటి ఏకాదశి పూజలు

-ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రముఖ పారిశ్రామికవేత్త సంపర సుధాకర శ్రీ వినాయక వర్మ



**కిర్లంపూడి,డిసెంబర్ 31 (వార్తాప్రభ) :** కిర్లంపూడి మండలం చిల్లంగి గ్రామంలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి పూజలు మంగళవారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని వేలాది మందులు భక్తులు ఆలయానికి తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని, ఉత్తర ద్వార దర్శనం చేసుకుని స్వామి వారి తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ప్రముఖ పారిశ్రామికవేత్త, ఆధ్యాత్మికపరుడు సంపర సుధాకర శ్రీ వినాయక వర్మ స్వామి వారిని దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వారి ఆశీస్సులు ప్రతి ఒక్కరి పైనా ఉండాలని కోరారు. ఆలయానికి వచ్చిన సంపర సుధాకర శ్రీ వినాయక వర్మకు ఆలయ కమిటీ సభ్యులు అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూఆలయంలో సుమారు రూ.40 లక్షలతో అన్నదాన సత్రం నిర్మిస్తున్న సంపర సుధాకర్ శ్రీ వినాయక వర్మకు కృతజ్ఞతలు తెలియజేశారు. ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయంలో వేధపండితులు సుప్రభాత సేవతో ప్రారంభించి విశేష పూజలు నిర్వహించారు. శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయానికి భారీగా భక్తులు తరలి రావడంతో భక్తులతో ఆలయం కిటకిలాడింది. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎటువంటి అసౌకర్యము కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.

## పేదలకు ఆర్థిక భరోసా ఎన్టీఆర్ భరోసా పింఛన్ : ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)

- మునగచెర్లలో పెన్షన్లు అందించిన ఎంపీ కేశినేని శివనాథ్ , ఎమ్మెల్యేలు తంగిరాల సౌమ్య, శ్రీరాం రాజగోపాల్ (తాతాయ్య), టిడిపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ



**నందిగామ,డిసెంబర్ 31 (వార్తాప్రభ) :** పేదల జీవితాలకు ఆర్థిక భరోసా కల్పించే అత్యంత సంతృప్తికరమైన సంక్షేమ కార్యక్రమం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ అని ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యేలు తంగిరాల సౌమ్య, శ్రీరాం రాజగోపాల్ (తాతాయ్య), టిడిపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ అన్నారు. బుధవారం మండల పరిధిలోని మునగచెర్ల గ్రామంలో ఎంపీ కేశినేని శివనాథ్ , ఎమ్మెల్యేలు తంగిరాల సౌమ్య, శ్రీరాం రాజగోపాల్ (తాతాయ్య), టిడిపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పించన్లు పంపిణీ చేశారు. ప్రజల యోగ క్షేమాలు అడిగి తెలుసుకుని వారందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, నిరుపేదలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల్లో ఏమైనా ఇబ్బందులు వున్నాయా అంటూ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఎన్డీయే కూటమి ప్రభుత్వం ప్రజలకు అండగా వుంటుందన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా ఒక రోజు ముందుగానే పించన్లు పంపిణీ చేయటం పై రాష్ట్ర ప్రజలందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యేలు తంగిరాల సౌమ్య, శ్రీరాం రాజగోపాల్, టిడిపి జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు దిశా నిర్దేశంలో ప్రతి పెన్షన్ దారుడికి పెన్షన్ అందటంతో వారిలో ఆర్థిక భరోసా పెరిగిందన్నారు. ప్రజల సంక్షేమమే ఎన్డీయే కూటమి ప్రభుత్వం లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మునగచెర్ల గ్రామ సర్పంచ్ పొంగులూరి నరసింహారావు, కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు, కంచికచర్ల మార్కెట్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి బాబు, నందిగామ మున్సిపాలిటీ చైర్మన్ మండవ కృష్ణ కుమారి, నందిగామ నియోజకవర్గ పరిశీలకుడు బచ్చుల సుబ్రహ్మణ్య బోసు, నందిగామ రూరల్ మండలం పార్టీ అధ్యక్షుడు వీరంకి వీరస్వామిన్, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ సజ్జ అజేయ్, ఎన్టీఆర్ జిల్లా సోషల మీడియా కో-ఆర్డినేటర్ చిరుమామిళ్ల కృష్ణ,మునగచెర్ల పాల కేంద్రం అధ్యక్షుడు కల్లూరి నాగేశ్వరారావు, పాలకేంద్రం డైరెక్టర్ నెలకుదిటి నాగేశ్వరరావు లతో పాటు ఎన్డీయే కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ వాసవి విద్యార్థులకు పతకాల పంట



**పెడన,డిసెంబర్ 31 (వార్తాప్రభ) :** నందమూరు గ్రామంలోని శ్రీ వాసవి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు పతకాల పంట పండింది. కళాశాలకు చెందిన విద్యార్థులు ఐ పి ఎస్ జి ఎమ్ 2025 లో పతకాలు సాధించారు. డిసెంబర్ 29 30 తారీఖుల్లో విజయవాడలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జరిగిన ఐ పి ఎస్ జి ఎమ్ రీజినల్ మీట్ లోవివిధ విభాగలలో ఈ ఘనత సాధించారు. జనవరిలో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలకు వీరు అర్హత సాధించారని ప్రిన్సిపాల్ ఎన్ వి కె ప్రసాద్ తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థులను కళాశాల చైర్మన్ గుడివాడ ప్రసాద్ సెక్రటరీ తాడేపల్లి మెహర్ బాబా రెస్పాండెంట్ కాకి కుమార్ బాబు డైరెక్టర్ లు దోసపాటి బాబా తమ్మన సాయి పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్వికె ప్రసాద్ అధ్యాపక అధ్యాపకేతల సిబ్బంది అభినందించారు




మైలవరం మండలంలోని కీర్తిరాయునిగూడెంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు బుధవారం స్థానిక కూటమి నాయకులతో కలసి లబ్దిదారులకు పంపిణీ చేశారు. పింఛన్ లబ్ధిదారులతో స్వయంగా మాట్లాడారు. వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. ముందస్తు పింఛన్ల పంపిణీతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు.

-మైలవరం,డిసెంబర్ 31 (వార్తాప్రభ) :

## 24 గంటల్లో భారీ చోరీ కేసు ఛేదన

- 21.05 లక్షల నగదు, 210 గ్రాముల బంగారం స్వాధీనం





**కాకినాడ,డిసెంబర్ 31 (వార్తాప్రభ) :** కాకినాడ జిల్లాలోని కరప పోలీస్ స్టేషన్లో ఇటీవల చోటు చేసుకున్న భారీ చోరీ కేసును పోలీసులు ఛేదించారు. 24 గంటల్లోనే నిందితుడిని అదుపులోకి తీసుకుని, అతడి వద్ద నుంచి 21.05 లక్షల నగదు, 210 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించి వివరాలను కాకినాడలోని డీఎస్పీ మనీష్ దేవరాజ్ పాటిల్ బుధవారం కార్యాలయంలో విలేకరులకు వివరించారు. కాకినాడ పర్లోపేటకు చెందిన సుంకర తేజ ( 22) వృత్తి మేస్త్రీగా పని చేస్తూ, వివిధ ఇళ్లలో చోరీలకు పాల్పడినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. నగర పరిధిలోని కాకినాడ III టౌన్, ఇంద్రపాలెం పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన పలు కేసులకు సంబంధించి 13 కేసుల్లో ఇతడే నిందితుడని నిర్ధారించారు. ముద్దాయి తేజ పర్లోపేటలో ఉన్నాడని రూరల్ ఇన్స్పెక్టర్ డిఎస్ చైతన్య కృష్ణకు సమాచార రావడంతో కరప పోలీసులు అతన్ని పట్టుకున్నట్లు కాకినాడ డీఎస్పీ మనీష్ దేవరాజ్ పాటిల్ తెలిపారు. ముద్దాయి తేజను కోర్టులో హాజరుపరిచారు. ఇప్పటివరకు 13 చోరీలకు పాల్పడినట్లు డీఎస్పీ గుర్తించారు. ముద్దాయిని పట్టుకోవడం పట్టుకొని చోరీ సొత్తు రికవరీ చేయడంలో ప్రతిభ కనపరిచిన రూరల్ సీఐ డిఎస్ చైతన్యకృష్ణ, కరప ఎస్సై టి సునీత, హెచ్సీలు జి నర్సింగరావు, సిహెచ్వివి నారాయణరెడ్డి, పిసీ జీకే సురేష్ కుమార్ తదితరు సిబ్బందిని డీఎస్పీ అభినందించారు.

## శ్రీ కోదండరామ స్వామి దేవాలయంలో గోదాదేవికి ఘనంగా ధనుర్మాసం సారె



**హనుమాన్ జంక్షన్,డిసెంబర్ 31 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం రంగయ్య అప్పారావుపేట గ్రామంలో శ్రీ కోదండరామ స్వామి దేవాలయంలో వేంచేసి ఉన్న గోదాదేవి అమ్మవారికి నేడు భక్తులు ఘనంగా ధనుర్మాసం సారే ను సమర్పించినట్లు ఆలయ అభివృద్ధి కమిటీ కోశాధికారి పరుచూరి సుకన్య తెలియజేశారు. ఈ సందర్భంగా పరుచూరి సుకన్య మాట్లాడుతూ ధనుర్మాసం సందర్భంగా గోదాదేవి అమ్మవారికి పసుపు, కుంకుమ, గాజులు, చీర, పిండి వంటలతో భక్తులు ఘనంగా సారేను సమర్పించారని ఆలయ అర్చకులు సామవేదం అరుణ్ కుమార్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పరుచూరి రామకృష్ణ,దొడ్డపనేని సుశీల, లింగం దుర్గ, పరుచూరి వెంకటసుబ్బమ్మ, పరుచూరి రాజేశ్వరి, లింగం జ్యోతి, కాట్రగడ్డ కృష్ణకుమారి, మున్నంగి శివకుమారి, లింగినేని జయలక్ష్మి, నర్రా సీతారత్నం, కొమ్మినేని విజయలక్ష్మి, నల్లిబోయిన లక్ష్మి, నల్లిబోయిన నాంచారమ్మ, నగుళ్ళ అన్నపూర్ణ, కొక్కిరపాటి పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానోపాధ్యాయులు బసవలింగం వృత్తే దైవంగా పని చేశారు

**కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**



**శేరింగంపల్లి,డిసెంబర్ 31 (వార్తాప్రభ,):**మాదాపూర్ జెడ్పీహెచ్ఎస్ లో నిర్వహించిన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మరియు మాజీ మండల విద్యాధికారి శేరింగంపల్లి మడపతి బసవలింగం పదవీ విరమణ సభలో శేరింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ ప్రధానోపాధ్యాయులు బసవలింగం దంపతులను శాలువా కప్పి పూలబోకే ఇచ్చి ఘనంగా సన్మానించారు.కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. బసవలింగం విద్యయే వృత్తిగా భావించి విద్యార్థుల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు.తనకు ఉపాధ్యాయులు అంటే ఎంతో అభిమానం అని ఇలాంటి వృత్తిలో రాణించడం హెచ్ఎం చేసుకున్న అదృష్టం అన్నారు. సమాజంలో అందరికంటే ఒక ఉపాధ్యాయుడికి తగిన గౌరవం లభిస్తుందని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు మానవతా విలువలు పెంపొందించాలని కోరారు.ముఖ్యంగా ప్రతి తల్లిదండ్రులు పిల్లలను బాగా చదివించి ఉన్నత విద్యను అభ్యసించేలా ఉండాలని కోరారు. విద్యతోనే మనిషికి సమాజంలో తగిన గుర్తింపు లభిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పీ ఆర్ టీ యూ జిల్లా అధ్యక్షులు మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కృష్ణ రెడ్డి,గౌరవ అధ్యక్షులు రాఘవేందర్,డివిజన్ ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్ తదితర పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్ లో మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయం గా పనిచేస్తున్నాం

● కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



**శేరింగంపల్లి,డిసెంబర్ 31 (వార్తాప్రభ):**శేరింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గౌలిదోడి లో స్థానిక ప్రజా సమస్యల పై గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పాదయాత్ర చేశారు.ఈ సందర్భంగా కాలనీ వీధుల్లో పర్యటించి అక్కడి సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు.ఈ మేరకు తమ కాలనీలో భూగర్భ డ్రైనేజీ పనులు పూర్తయ్యాయని,పెండింగ్ లో ఉన్న సీసీ రోడ్లను పూర్తి చేయాలని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి గారిని కోరారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తక్షణమే స్పందించి అక్కడే ఉన్న అధికారులకు వాటిని నోట్ చేసుకొని వీలైనంత త్వరగా అందుకు అవసరమైన నిధులు కేటాయించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులు చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని తమ కాలనీ అభివృద్ధికి ఎల్లవేళలా నిధులు అందుబాటులో ఉంచి సహకరిస్తున్న కార్పొరేటర్ కి కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.డివిజన్ పరిధిలో ప్రతి కాలనీ,బస్తీలో ప్రజలకు మెరుగైన మౌలికవసతులు కల్పించడమే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని,ప్రజల అవసరాలకు అనుగుణంగా మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నామని చెప్పారు..ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకోని రావాలని ప్రజలను కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు శివ సింగ్,రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంతు నాయక్,సీనియర్ నాయకులు కిషన్ గౌలి,సుమన్,ప్రకాశ్,గిరి, నర్సింగ్,గోపాల్,మణికంఠ, శ్రీశైలం,వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్,మహిళలు,స్థానిక నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఆల్ ఇండియా క్రాఫ్ట్స్ మేళాలో అలరించిన జానపద నృత్యాలు





**శేరింగంపల్లి డిసెంబర్ 31 (వార్తాప్రభ):** మాదాపూర్ లోని శిల్పారామం లో నిర్వహిస్తున్న అల్ ఇండియా క్రాఫ్ట్స్ మేళ సందర్భంగా దాదాపుగా 450 స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగాయి. సందర్శకులు అధిక సంఖ్యా లో పాల్గొని చేనేత హస్తకళా ఉత్పత్తులను కొనుగోలు చేస్తున్నారు యూ ఎస్ నుండి విచ్చేసిన కూచిపూడి కళాకారిణి అపర్ణ సిరిగిరి కూచిపూడి ప్రదర్శన,చెన్నై నుండి విచ్చేసిన నాట్య గురువులు ప్రతీష్ కుమార్ శివానంద శిష్య బృందం భరతనాట్యం,మోహినియాట్టం, తెయ్యమ్ నృత్య ప్రదర్శనలను ప్రదర్శించారు.ఝార్ఖండ్ నుండి విచ్చేసిన పురూలియా చౌ కళాకారులూ మరియు కర్ణాటక నుండి విచ్చేసిన గారడీ గోమ్బ బొమ్మలు జానపద కళాకారుల నృత్యాలు అలరించాయి.

# చట్టం ఎవడబ్బ సొత్తు కాదు!!

● తుంగలో తొక్కుతున్న కమిషనరుపై చర్యలు తీసుకోండి ● అక్రమంగా, ఇష్టానుసారంగా చేస్తున్న కూల్చివేతలు ఒప్పుకోము ● 43 మైసమ్మ గుళ్లను కూల్చిన వారిపై చర్యలు ఇంకెప్పుడు ● చిరు వ్యాపారులకు నష్టపరిహారం ఇవ్వకుండా రోడ్డుపాలు చేశారు ● రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్



**పెద్దపల్లి/ గోదావరిఖని: డిసెంబర్ 31 (వార్తాప్రభ ప్రతినిధి)** చట్టం ఎవడబ్బ సొత్తు కాదు అని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో అక్రమంగా, ఇష్టానుసారంగా చేస్తున్న కూల్చివేతలపై కన్నెర్ర చేస్తూ రామగుండం కమిషనర్ అరుణ శ్రీ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు డిమాండ్ పత్రాన్ని అందజేశారు మాజీ ఎమ్మెల్యే. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ....... ప్రజాస్వామ్యాన్ని నియమ నిబంధనలను తుంగలో తొక్కుతున్న కమిషనరుపై చర్యలు తీసుకోండి అని డిమాండ్ చేశారు. 43 మైసమ్మ గుళ్లను కూల్చిన వారిపై చర్యలు ఇంకెప్పుడు అని ప్రభుత్వాన్ని, ప్రభుత్వాధికారులను ప్రశ్నించారు. చిరు వ్యాపారులకు నష్టపరిహారం ఇవ్వకుండా వారి బతుకులు రోడ్డుపాలు చేసిన సంగతిపై తక్షణమే స్పందించి ప్రభుత్వం న్యాయం చేయాలి అని డిమాండ్ చేశారు.

# మారోజు వీరన్న జయంతిని ఘనంగా జరపండి

● విశ్వబ్రాహ్మణ సంఘాల శ్రేణులకు మారోజు సోమాచారి పిలుపు.

● 1నుంచి 31 వరకు మారోజు వీరన్న జయంతి ఉత్సవాలను జరపాలి.



**జవహర్ నగర్, డిసెంబర్ 31:(వార్తా ప్రభ)**విశ్వబ్రాహ్మణ హక్కుల సాధనసమితి( చీఫ్)మారోజు సోమాచారి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమ స్థాపికుడు, దళిత బహుజన ఉద్యమ సిద్ధాంతకర్త, మారోజు వీరన్న 64వ జయంతిని ప్రజలు ప్రజాసామిక వాదులు తెలంగాణ ఉద్యమకారులు, విశ్వబ్రాహ్మణ సంఘాల శ్రేణులు ప్రతి ఒక్కరూ మండల గ్రామ జిల్లా కేంద్రాల్లో ఆయన చిత్రపటాన్ని పెట్టి ఘనంగా జయంతి ఉత్సవాలను జనవరి 1 నుండి 31 వరకు పెద్ద ఎత్తున నిర్వహించాలని, ఆయన చేసిన త్యాగ పలితాంగా మరియు సాంస్కృతిక ఉద్యమ కార్యక్రమాల వల్లే , తెలంగాణ సిద్ధించిందని తెలంగాణ పౌరులుగా ఆ మహనీయునికి జయంతిని జరపడం మన అందరి బాధ్యత అని అన్నారు. అంతేకాకుండా ఆంధ్ర పాలకుల పరిపాలనలో జై తెలంగాణ అనడానికి భయపడే రోజుల్లో మారోజు వీరన్న తెలంగాణ మహాసభ ద్వారా లక్షలాది మంది కలించి సాంస్కృతిక ఉద్యమానికి తెర లేపాడంజరిగిందని, అసిత్వ పోరాటాల ద్వారా హక్కులను సాధించి ఆత్మగౌరవ ఎజెండాతో మేమెంతో మాకు అంత వాటా అని నినాదించారు. అని ఆయన ఒక ప్రకటనలో తెలపడం జరిగింది.

# కుత్బుల్లాపూర్ అభివృద్ధిపై ఎంపీ ఈటల రాజేందర్‌కు వినతి

***మెట్రో విస్తరణ, ఫ్లైఓవర్ల నిర్మాణానికి డిమాండ్‌జీడిమెట్ల మీదుగా అల్వాల్‌కు మెట్రో, గండిమైసమ్మ వరకు ఫ్లైఓవర్ నిర్మించాలని విజ్ఞప్తి.***



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 31, (వార్తాప్రభ) :** మేడ్చల్-మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని కుత్బుల్లాపూర్ ప్రాంతాన్ని పారిశ్రామికంగా, రవాణా పరంగా అభివృద్ధి చేయాలని కోరుతూ మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ కు నియోజకవర్గ ప్రముఖులు విన్నవించారు. 'మినీ ఇండియా'గా పిలువబడే ఈ నియోజకవర్గంలో పెరిగిన జనాభాకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పించాలని వారు కోరారు.ప్రధాన రవాణా డిమాండ్లు:మెట్రో రైలు విస్తరణ : కూకట్‌పల్లి, మూసాపేట్ నుండి ఐడీఏ జీడిమెట్ల మీదుగా అల్వాల్ వరకు మెట్రో లైన్‌ను ప్రతిపాదించాలని, దీనివల్ల లక్షలాది మంది కార్మికులకు, ఉద్యోగులకు ప్రయాణ సౌకర్యం మెరుగుపడుతుందని వివరించారు. **ఫ్లైఓవర్ నిర్మాణం** : నిత్యం ట్రాఫిక్ రద్దీతో నరకప్రాయంగా మారిన బాలానగర్ నుండి గండిమైసమ్మ వరకు భారీ ఫ్లైఓవర్ నిర్మించాలని, ఈ విషయంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించాలని ఎంపీని కోరారు.పరిశ్రమల పునరుద్ధరణ - ఉపాధి కల్పన:కుత్బుల్లాపూర్ పారిశ్రామిక వాడలోని మూతపడ్డ పరిశ్రమల పునరుద్ధరణపై కూడా ఎంపీకి విన్నవించారు.1. హెచ్.ఎం.టి ఈ ప్రతిష్టాత్మక కార్మాగారాన్ని పునరుద్ధరించి కార్మికులకు అండగా నిలవాలని కోరారు.2. ఏపీ టెక్స్‌టైల్స్ : గత 40 ఏళ్లుగా మూతపడి ఉన్న ఏపీ టెక్స్‌టైల్స్ మిల్లును పునర్నిర్మించడం ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని విన్నవించారు.మినీ ఇండియాగా కుత్బుల్లాపూర్:సుమారు 6 లక్షల మంది ఓటర్లు, 15 మంది కార్పొరేటర్లతో విస్తరించి ఉన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దేశంలోని అన్ని ప్రాంతాల ప్రజలతో కూడిన 'మినీ ఇండియా' అని, ఈ ప్రాంత సమస్యలను ప్రధానమంత్రి మరియు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని నాయకులు ఈటల రాజేందర్ ని ప్రార్థించారు. ఈ సమస్యలపై సంబంధిత అధికారులతో తక్షణమే సమీక్షా సమావేశం ఏర్పాటు చేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు.

# శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం 2026 క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే





**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 31, (వార్తాప్రభ) :** శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కే.పి. వివేకానంద బుధవారం తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత కొన్ని సంవత్సరాలుగా శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం రూపొందిస్తున్న క్యాలెండర్‌లను ఆవిష్కరిస్తూ రావడం ఆనందంగా ఉందన్నారు. క్యాలెండర్‌లో తిథి, వారము, నక్షత్రాలతో పాటు సామాన్యులకు ఉపయోగపడే నిత్యకృత్యాలకు సంబంధించిన అనేక అంశాలను పొందుపరచడం ప్రశంసనీయమని పేర్కొన్నారు. బ్రాహ్మణులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని, ముఖ్యంగా వారి కార్యక్రమాల కోసం అవసరమైన స్థల కేటాయింపునకు తనవంతు సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు గోగులపాటి కృష్ణమోహన్ మాట్లాడుతూ, సంస్థ ఆరంభం నుంచే అనేక సామాజిక కార్యక్రమాలు చేపడుతూ వస్తోందని తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా విస్తృత సమాచారం కలిగిన క్యాలెండర్‌లను ముద్రించి ఉచితంగా అందజేస్తున్నామని చెప్పారు. టిబిఎస్పీ ద్వారా విదేశీ విద్య, స్వయం ఉపాధి కోసం ఆర్థిక సహాయం పొందేందుకు హామీ పత్రాలు తీసుకున్నప్పటికీ ఇప్పటివరకు లబ్ధి పొందని వారి సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించాలని కోరగా, ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వివేకానందను వేదపండితులు వేదమంత్రాలతో ఆశీర్వంచారు.ఈ కార్యక్రమంలో సంఘం ముఖ్య సలహాదారు సర్వేపల్లి రమేష్ కుమార్, ఉపాధ్యక్షులు గడ్డం రాంబాబు, ప్రధాన కార్యదర్శి నిట్టల సుబ్రహ్మణ్యం, సంయుక్త కార్యదర్శులు హరి రాఘవేంద్ర శర్మ, సింహాచలం శ్రీధరాచార్యులు××, ప్రచార కార్యదర్శి జగదీష్, కార్యవర్గ సభ్యులు కనుపర్తి సాయిరాం, సాయి భరత్, రమేష్ కులకర్ణి, చింతపట్ల వెంకటరమణాచార్యులు, మహిళా కార్యవర్గ సభ్యులు బండి సాయి సుందరి, సునీత, సభ్యులు పృత్యుంజయ శర్మ, శంకర్ శాస్త్రి, గడ్డం గోవర్ధన్, అంజలి దివాకర్, మానస సిద్ధేశ్వర్ రావు, వెంకట శేషాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# వార్తా ప్రభ హైదరాబాద్

## రైతులకు అందుబాటులో యూరియా

**యాసంగి పంటకు కొరతలేదు - వ్యవసాయ అధికారి జి,నర్మద**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సుజాతనగర్, యాసంగి పంటకు యూరియా కొరతరాదని రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని మండల వ్యవసాయ అధికారి నర్మద బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలం లోనీ పిఏసిఎస్ లో 335 బస్తాలు యూరియా , మరియు ప్రైవేట్ డీలర్స్ దగర 1124 ఉన్నాయని మండలంలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఎటువంటి కొరత లేకుండా సొసైటీ ల ద్వారా రైతులకు సకాలంలో యూరియా అందిస్తామని రైతులకి తెలిపారు.

## పోలింగ్ బూత్ ఏర్పాటు చేయండి!!

***ఓటర్ల సౌకర్యార్థం ఉర్దూ మీడియం స్కూల్ ఎంపిక చేయండి మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్***



**పెద్దపల్లి/ రామగుండం: డిసెంబర్ 31 (వార్తాప్రభ ప్రతినిధి)** రామగుండం నగర పాలక సంస్థల పరిధిలోని అక్బర్ నగర్లో పోలింగ్ బూత్ ఏర్పాటు చేయాలని మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్ కోరుతూ సామాజిక మాధ్యమం వాట్సాప్ ద్వారా విజ్ఞప్తి పత్రాన్ని నగరపాలక సంస్థ కమిషనర్ కు అందజేశారు. ఓటర్ల సౌకర్యార్థం ఉర్దూ మీడియం స్కూల్ ఎంపిక చేయండి అని విజ్ఞప్తి పత్రంలో కోరినట్లు తెలిపారు.

## జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు...

***బొకేలు, శాలువాల బదులు విద్యార్థులకు ఉపయోగపడే సామగ్రి అందించాలి : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్***




**భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కొత్తగూడెం,జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రానున్న నూతన సంవత్సరం జిల్లా ప్రజలందరికీ ఆరోగ్యం, ఆనందం, శాంతి, సమృద్ధి తీసుకురావాలని, జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగంగా సాగాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడానికి తనను కలెక్టర్ కార్యాలయానికి కలిసేందుకు వచ్చే అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు బొకేలు, పుష్పగుచ్ఛాలు, శాలువాలు తీసుకొని రావద్దని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. నూతన సంవత్సరం సందర్భంగా బొకేలు, శాలువాలు, పుష్పగుచ్ఛాలు అంచి శుభాకాంక్షలు తెలపడం సహజమేనని, అయితే వాటికి బదులుగా పేద విద్యార్థులకు ఉపయోగపడే నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, తదితర అవసరమైన సామగ్రిని అంంచాలని ఆయన సూచించారు. ఈ విధంగా అందించే సామగ్రి పేద విద్యార్థుల చదువుకు ఎంతగానో ఉపయోగపడుతుందని,సేకరించిన విద్యా సామగ్రిని త్వరలో అర్హులైన విద్యార్థులకు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.

# అందరితో చర్చిస్తాం సిఎం సిపిఆర్వో మల్సూర్‌జర్నలిస్టుల జాతరకు తప్పకుండా సహకరిస్తాం

**జర్నలిస్టు సంఘాల జేఏసీకి హామీ**



**భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కొత్తగూడెం,తెలంగాణలోని అన్ని జర్నలిస్టుల సంఘాలతో సంప్రదింపులు జరిపిన తర్వాతనే అక్రిడిటేషన్, తదితర వ్యవహారాలపై ముందుకు వెళ్లాలని భావిస్తునట్లు ముఖ్యమంత్రి చీఫ్ పిఆర్వో మల్సూర్ అన్నారు.రాష్ట్ర సచివాలయంలో బుధవారం తెలంగాణ జర్నలిస్టు సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ (జేఏసీ) సభ్యులతో ముఖ్యమంత్రి చీఫ్ పిఆర్వో మల్సూర్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టు సంఘాల జేఏసీ మార్చిలో తలపెట్టిన 'జర్నలిస్టుల జాతర'కు తప్పకుండా సహకరిస్తాని అన్నారు. తమకు అనేక కోణాలలో వివిధ సమస్యలు దృష్టికి వచ్చాయని, ప్రతి సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం అనేక విధాలుగా ప్రయత్నాలు చేస్తుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టు సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ (జేఏసీ) నేతలు కె.కోటేశ్వర్ రావు, అనంచిన్ని వెంకటేశ్వరరావు, బిఎల్ఎన్ చారి, కోకన్వీనర్ సి.హెచ్.వెంకటేశ్వర్లు, రాగుల శ్రవణ్, కో- ఆర్డినేటర్లు మల్లిఖార్జున్, షేక్ అహ్మద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## కొత్త ఏడాదిలో కుర్చీలు కదులుతాయా... బాబు ప్లాన్ ఏంటి ?

క్యాలెండర్ ఇయర్ లో 2025 వెళ్ళిపోయి 2026 వచ్చేసింది. కొత్త ఏడాదిలో ఏమి జరుగుతుంది ఎలా ఉంటుంది అన్న ఉత్కంఠ అందరిలో ఉంటుంది. అంతే కాదు ఈ ఏడాదిలో రాజకీయాలు ఎలా ఉంటాయి ఇతర రంగాలు ఎలా ఉంటాయి అన్న చర్చ కూడా సాగుతూ ఉంటుంది. ముఖ్యంగా ప్రజలతో ముడిపడి ఉన్న రంగాలలో జనాలు కూడా ఇన్వాల్వ్ అవుతూంటారు. ఇదిలా ఉంటే ఏపీ వరకూ చూస్తే 2025 సక్సెస్ ఫుల్ గా కూటమి ప్రభుత్వం పాలన పూర్తి చేసుకుంది. ఇలా ఎందుకు అంటున్నారు అంటే కూటమిలో లుకలుకలు లేవు, అంతే కాదు మిత్రులు అంతా ఒక్కటిగా ఉంటూ ఐక్యత చాటారు. దాంతో పాలన సజావుగా సాగుతూ వచ్చింది. ఇక కూటమి ప్రభుత్వం మీద రకరకాలైన ఊహాగానాలు 2025 లో వినిపించాయి. మెగా బ్రదర్ నాగబాబుకు కేబినెట్ లో బెర్త్ ఈ ఏడాద్ దక్కుతుందని అంతా అనుకున్నారు. అయితే ఆయన ఎమ్మెల్సీ అయి తొమ్మిది నెలలు గడచింది కానీ మంత్రి సీటు మాత్రం దక్కలేదు. అయితే దాని వెనక ఒక వ్యూహం ఉందని అంటున్నారు. 2026 లో మంత్రి వర్గ విస్తరణ ఉండొచ్చు అని కూడా ప్రచారం సాగింది. 2024 జూన్ 12న కూటమి ప్రభుత్వం పదవీ బాధ్యతలు స్వీకరించింది. దాంతో 2026 జూన్ నాటికి కచ్చితంగా రెండేళ్ళు పూర్తి అవుతుంది. దాంతో మంత్రి వర్గంలో భారీ మార్పులు ఉంటాయని చర్చ అయితే సాగుతోంది. ఎందుకంటే సాధారణంగా మంత్రివర్గంలో ఎవరైనా మార్పులు చేర్పులు అన్నవి రెండేళ్ళ పాలన తరువాత చేస్తూంటారు. చివరి ఏడాది పూర్తిగా ఎన్నికల ఏడాదిగా చెబుతారు. దాంతో తమ పాలన ప్రజలకు ఇంకా చేరువ కావాలన్నా సమర్థంగా సాగాలి అన్నా కూడా కూడా ఈ సమయం కరెక్ట్ గా సరిపోతుందని భావిస్తారు. మరీ మూడేళ్ల తరువాత మార్పులు చేసినా ఫలితాలు సమయాభావం వల్ల రావు అన్న ఆలోచనలు కూడా ఉంటాయి. దాంతో రెండేళు అన్నది అంతా ఫాలో అయ్యే ఒక కీలక ముహూర్తం అని అంటారు. దాంతో ఏపీలో కూటమి ప్రభుత్వం కూడా రెండేళ్ళ పాలనను బేరీజు వేసుకుంటూ మంత్రివర్గంలో భారీగానే మార్పులు చేర్పులు చేస్తుందని అంటున్నారు. అదే విధంగా చూసుకుంటే ఎవరు లోపలికి ఎవరు పదవులు కోల్పోయేది అన్నది మరో చర్చ. ఏపీలో చూస్తే కూటమికి 164 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. మంత్రివర్గంలో ప్రస్తుతం ఒక ఖాళీ ఉంది. ఇక మార్పులు చేర్పులు అని చేసినా మరో అరడ డజన్ దాకా అయితే తీసుకునేందుకు వీలు ఉంటుంది. అలా చూస్తే ఆరేడు కేబినెట్ బెర్త్ ల కోసం పెద్ద ఎత్తున పోటీ ఉంటుంది. అయితే ప్రాంతాలు రాజకీయ అవసరాలు, సామాజిక పరిస్థితులు ఇవన్నీ ఆలోచించిన మీదటనే మంత్రివర్గంలో మార్పులు చేర్పులు ఉండొచ్చు అని అంటున్నారు. అయితే ఎపుడు మార్పులు జరిగినా ఉత్తరాంధ్రలో ఒక మంత్రి, గోదావరి జిల్లాలో మరో మంత్రి, రాయలసీమలో ఇంకో మంత్రి ఇలా ఈ ముగ్గురికీ పదవీ గండం తప్పదని అంటున్నారు వీరితో పాటుగా పనితీరు ఇంకా మెరుగు కాలేని మరో ముగ్గురుకి కూడా మాజీలు అయ్యే యోగం ఈ ఏడాది ఉంటుందని రాజకీయ జోస్యాలు అయితే వెలువడుతున్నాయి. ఇక ఈసారి విస్తరణ అంటూ జరిగితే విశాఖ జిల్లాకు చాన్స్ ఇస్తారని అంటున్నారు. కొత్తగా ఏర్పడిన పోలవరం జిల్లా నుంచి మరొకరికి పదవి ఇక గోదావరి జిల్లాలో ఒక సీనియర్ బీసీ నేత, మాజీ మంత్రికి మంత్రి యోగం ఉండొచ్చు అంటున్నారు. రాయలసీమలో కూడా రాజకీయ సమీకరణలు చూసి ఒక బలమైన సామాజిక వర్గానికి అవకాశం కల్పించవచ్చు అని అంటున్నారు. చూడాలి మరి 2026 ఎవరి ఆశలను పెంచుతుందో ఎవరిని కిందకు దించుతుందో

## మున్సిపల్ కార్యాలయానికి అక్కల గంగాధరరావు నాయుడు పేరు

**- కౌన్సిల్ సమావేశంలో ధన్యవాదాలు తెలిపిన మనవడు అక్కల గాంధీ**



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 31 (వార్తా ప్రభ ప్రతినిధి):** కొండపల్లి మున్సిపల్ కార్యాలయ భవనానికి అక్కల గంగాధర రావు నాయుడు పేరు పెట్టారు. ఆయన మునుసుబుగా ఉన్న సమయంలో గ్రామాభివ ృద్ధికి తన సొంత స్థలాన్ని పాలన కేంద్రం కోసం వితరణ చేశారు. అందుకు క ృతజ్ఞతగా కొండపల్లి మున్సిపాలిటీ పాలకవర్గం ఏర్పడిన తర్వాత సమావేశంలో ఆయన పేరు పెట్టేలా తీర్మానం చేశారు. ఈ సందరరేగా బుధవారం మున్సిపల్ కార్యాలయంలో జనసేన పార్టీ మైలవరం నియోజకవర్గ ఇన్ చార్జి అక్కల రామ్మోహన రావు (గాంధీ) భవనానికి తన తాత పేరు పెట్టినందుకు ఎమ్మెల్యే వసంత క ృష? ప్రసాద్ కు, కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు కు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ మునుసుబుగా, కొండపల్లి గ్రామ మొట్టమొదటి సర్పంచ్ గా, జిల్లా బోర్డు సభ్యుడిగా కొండపల్లి అభివ ృద్ధికి క ృషి చేశారని తెలిపారు. తన సొంత స్థలాన్ని కేటాయించి పాలన భవనం, ఇతర సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. ఆయన బాటలో అక్కల వంశస్థులు తమ వంతు సేవ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాస రావు, టీడీపీ కౌన్సిలర్లు, కో- ఆప్షన్ సభ్యులు షేక్ మహబూబ్ సుభాని, యర్రంశెట్టి నాని, నగీన, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు చెరుకుమల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంచి మాటల మణిహారాలు



మంచితనం నీదైతే
సంస్కారం తోడైతే
జగమంతా బంధువులే!
అనురాగ సింధువులే!
మానవత్వం చూపితే
దైవత్వం పొందితే
ఎంతైనా మంచిదే
బ్రతుకులోన గౌరవమే
మితిమీరితే వాగుడు
అహర్నిశలూ సణుగుడు

చూడంగా హానికరము
దూరముంటే క్షేమము
లోపాలను వెదకరాదు
అవహేళన చేయరాదు
ఆశ్రయించిన వారికికీడు
తలపెట్టరాదు

-గద్వాలసోమన్న,
గణితో పాధ్యాయుడు
సెల్:9966414580

## చేసేపని హెూంగార్డు గా సేవలు మాత్రం యమాగా

● " వినయ్ సేవలకు ఘనంగా సత్కారం " ● "న్యూ జనరేషన్ యూనిటీ ఆర్గనైజేషన్ సాయి వినయ్ కుమార్ కొండపల్లి ఉరుసుమహోత్సవంలో ఘన సత్కారం "



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)** హజరత్ సయ్యద్ షా బుఖారి రహిమతుల్లా అలైహి 429వ కొండపల్లి ఉరుసు మహోత్సవములకు న్యూ జనరేషన్ యూనిటీ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక కార్యదర్శి సాయి వినయ్ కుమార్ వారి సంస్థ సభ్యులను ప్రత్యేకించి ఆహ్వానించారు. లక్షల మందికి అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తూ...వందలాదిమంది విద్యార్థులకు ఉచిత విద్య అందిస్తూ దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల పిల్లలకు పౌష్టికాహారం అందిస్తూ ఎంతోమంది నిరుపేదల మహిళలకు వృద్ధులకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థిని విద్యార్థులకు సాంప్రదాయాలు ఐకమత్యంపై, దురాలవాట్లు పై ప్రత్యేక అవగాహన అందిస్తూ పేద విద్యార్థుల కోసం సంస్థ కార్యాలయం నందు ఉచిత గ్రంథాలయం కూడా ఏర్పాటు చేసిన ఘనత వినయ్ ది కులమతాలకతీతంగా సేవా అందిస్తున్న సంస్థకు సంస్థను నడిపిస్తున్న హెూంగార్డ్ సాయి వినయ్ కుమార్ తను చేస్తున్న వృత్తిపట్ల తన దేశం కోసం ఒక బాధ్యతగా తీసుకొని ఇటు ఉద్యోగాన్ని అటు సేవా కార్యక్రమాల్ని అందరికీ ఆదర్శంగా అందిస్తున్నారు . కావున ఉత్సవ మహోత్సవంలో చిరు సత్కారం అందించి ఆల్తాఫ్ బాబా మరియు ముస్లిం సంక్షేమ సంఘం అధ్యక్షులు ముక్తార్ ఆలీ, ప్రత్యేకంగా వారిని వారి సంస్థ సభ్యులను ఆశీర్వదించారు. ఇటువంటి స్వచ్ఛంద సంస్థకు ప్రతి ఒక్కరూ అండగా నిలిచి విద్యార్థి విద్యార్థులను పేద విద్యార్థులు దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులను పై చూపిస్తున్న సేవల్లో ప్రతి ఒక్కరూ భాగం అవ్వాలని ఆహ్వానిది సంస్థకు ఆర్థికంగా బలోపేతం చేస్తే ఎంతోమంది విద్యార్థులు తన భవిష్యత్తులోకి సంస్థ ఆదర్శంగా నిలుస్తుందని ప్రశంసలతో కొని ఆడారు. సంస్థ సభ్యులు చిన్న సతీష్ వంశి బుజ్జి శివ గౌతమ్ దయ జై బాబు తదితరులు ఉరుసు పాల్గొని దర్శన అందుకున్నారు. అనంతరం ఉరుసు కమిటీ పెద్దలు మరియు సంస్థ సభ్యులు అందరూ కలిసి ప్రతి ఒక్కరికి కూడా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## శాంతి, సోదర భావానికి చర్చిలు వేదిక కావాలి

● విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ ● మరనాత విశ్వాస సమాజ మందిరం పాస్టర్ అల్లూరి విశ్వప్రసాద్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు





**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రపంచ శాంతి, ఐక్యత, సేవా, సోదర భావాల వ్యాప్తికి చర్చిల పాత్ర ఎంతో కీలకమని మరనాత విశ్వాస సమాజ మందిరం పాస్టర్ అల్లూరి విశ్వప్రసాద్ తో ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. గాయత్రి నగర్ , పాలీ క్లినిక్ రోడ్ లోని మరనాత విశ్వాస సమాజ మందిరం పాస్టర్ అల్లూరి విశ్వప్రసాద్ ను బుధవారం ఆయన నివాసంలో ఎంపీ కేశినేని శివనాథ్ మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన సంవత్సరం అందరికీ ఆరోగ్యం, శాంతి, సమృద్ధిని తీసుకురావాలి" అని ఆకాంక్షిస్తూ పాస్టర్ అల్లూరి విశ్వప్రసాద్ కు ఎంపీ కేశినేని శివనాథ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మరనాత విశ్వాస సమాజ మందిరం చేపట్టే సేవా కార్యక్రమాలకు తన సహకారం వుంటుందని ఎంపీ కేశినేని శివనాథ్ భరోసా ఇచ్చారు. కూడా ఎంపీ కేశినేని శివనాథ్ కు పాస్టర్ అల్లూరి విశ్వప్రసాద్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజాసేవలో మరింతగా ముందుకు సాగాలని ఆశీర్వదించారు. అనంతరం వీరిద్దరూ సమాజాభివృద్ధి, యువతకు నైతిక విలువలు బోధన, సేవా కార్యక్రమాల విస్తరణ వంటి అంశాలపై కాసేపు చర్చించుకున్నారు. ప్రజలకు మేలు చేసే ప్రతి కార్యక్రమానికి తన వంతు మద్దతు అందిస్తానని ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి క్రిస్టియన్ సెల్ నాయకులు ఇత్తడి చార్లెస్, పాస్టర్ బీర రాజు , ఎన్టీఆర్ జిల్లా ఎన్.ఐ.ఆర్.డి అర్బన్ కో-ఆర్డినేటర్ వల్లభనేని నరసింహాచౌదరి లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పింఛను లబ్దిదారులకు పింఛను అందించిన విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర





**విజయవాడ పశ్చిమడిసెంబర్ 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర బుధవారం ఉదయం మిథిలా నగర్, విద్యాధరపురం, పరిసర ప్రాంతాలని పర్యటించి ఎన్టీఆర్ భరోసా పింఛను లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు.ఆ ప్రాంతాల్లో గల పింఛను లబ్దిదారుల ఆధార్ కార్డు పరిశీలించి, ఫేస్ రికగ్నిషన్ సిస్టం (ఎఫ్ ఆర్ ఎస్ ) ద్వారా చెక్ చేసి పింఛన్ డబ్బులు అంంచారు. వారితో మాట్లాడి వాళ్లకు ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు, ప్రతినెల పింఛను వస్తుందా లేదా, ఇంటికి వచ్చి ఇస్తున్నారా లేదా, ఎంత డబ్బులు ఇస్తున్నారు లాంటి ప్రశ్నలు వాళ్ళని అడిగి, ప్రతినెలా ఇస్తున్న పింఛను తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నూతన సంవత్సరం పురస్కరించుకొని ఒకరోజు ముందుగానే పింఛను పంపిణీ చేస్తున్నారని అన్నారు. సిబ్బం ఉదయం ఆరింటికల్లా పింఛను పంపిణీ మొదలుపెట్టరని, పింఛను పంపిణీలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా, పింఛను లబ్దిదారుల ఇంటి వద్దకు వెళ్లి పింఛను అంస్తున్నారని అన్నారు. నగరపాలక సంస్థ పరిధిలోగల సర్కిల్ 1 పరిధిలో 18,476 పెన్షన్లు, సర్కిల్ 2 పరిధిలో 23,396, సర్కిల్ 3 పరిధిలో 18,268 పెన్షన్లు ఉన్నాయని, వారందరికీ సిబ్బం సకాలంలో పెన్షన్ పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.తదుపరి ఆర్టీసీ వర్క్‌షాప్ రోడ్డు వద్ద గల అన్న కాంటీన్ పరిశీలించారు. అక్కడ వచ్చిన ప్రజలతో మాట్లాడి స్వయంగా ఆహార నాణ్యతను అడిగి తెలుసుకున్నారు. కిచెన్ పరిశుభ్రతను క్షేత్రస్థాయిలో పరిశీలించారు, త్రాగునీరు, వాడుక నీరు నిరంతరాయంగా రావాలన్నారు. నోడల్ ఆఫీసర్లు అందరూ తమ తమ అన్న క్యాంటీన్లోని ప్రతిరోజు వీక్షించి ఎటువంటి లోపాలు ఉన్న వెంటనే సరి చేయాలని, ఎటువంటి రిపేర్లు ఉన్న వెంటనే మరమ్మతులు చేయించేటట్టు చర్యలు తీసుకోవాలని అధికారాలను ఆదేశించారు.ఈ పర్యటనలో కమిషనర్ తో చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## వడ్డెర సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాం.....

**కార్పొరేషన్ చైర్మన్ మల్లెల ఈశ్వరరావు. ఎస్టీ జాబితాలో చేర్చడం పై కూటమి నాయకులతో చర్చిస్తాం**



**మచిలీపట్నం డిసెంబర్ 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)** :.ఆంధ్రప్రదేశ్ వడ్డెర వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్లెల ఈశ్వరరావు రాష్ట్ర పర్యటనలో భాగంగా బుధవారం మచిలీపట్నంలో పర్యటించారు. వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లెల ఈశ్వరరావు ప్రప్రదమంగా కృష్ణాజిల్లా ప్రధాన కేంద్రమైన మచిలీపట్నంకు రావడంతో ఆ సామాజి వర్గానికి చెందిన నాయకులు ,పెద్దలు ,మహిళలు ఘన స్వాగతం పలికారు. ఈ నేపథ్యంలో స్థానిక వడ్డెర నాయకులు, కుల బంధువులతో సమావేశం నిర్వహించారు. పలువురు వడ్డెర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ చైర్మన్ ఈశ్వరరావు మాట్లాడుతూ వడ్డెర జాతి అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. వడ్డెర ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలను ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకు వెళ్తానని హామీ ఇచ్చారు. సమస్యలను పరిష్కరించే విధంగా కూటమి ప్రభుత్వానికి చెందిన నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ,నారా లోకేష్ లు కట్టుబడి ఉన్నారని అన్నారు. వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ ,పాలకమండలి సభ్యులు సమిష్టిగా వడ్డెర అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. మచిలీపట్నంలో వడ్డెర కుల బంధువులను కలిసినందుకు హర్షం వ్యక్తం చేశారు. స్థానికంగా ఉన్న సమస్యలను కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని అన్నారు. మచిలీపట్నంలో వడ్డెర సొసైటీలో స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. అనా కాలముగా ఎదురుచూస్తున్న వడ్డెరల హక్కు ఎస్టీ జాబితాలో చేర్చడం పై ఆయన స్పంంచారు. వడ్డెరలను ఎస్టి జాబితాలో చేర్చే విధంగా ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకువెళ్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో వడ్డెర వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ డైరెక్టర్ మహాలక్ష్మి, స్థానిక నాయకులు వేముల దుర్గారావు, శివరాత్రి నాగరాజు, గుంజ వీరన్న , బత్తుల దుర్గారావు, వేముల దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## కాకినాడలో టైటానిక్ ఎగ్జిబిషన్ ప్రారంభం



**కాకినాడ, డిసెంబర్ 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నగరంలో వినోదాన్ని పంచేందుకు ఎగ్జిబిషన్ ప్రారంభమైంది. బుధవారం రాత్రి హై స్కూల్ గ్రౌండ్లో ఈ టైటానిక్ ఎగ్జిబిషన్ ఆకర్షణగా మారింది. ఈ ఎగ్జిబిషన్ను ఎమ్మెల్యే వనమాడి తనయుడు మోహన్ వర్మ ప్రారంభించారు. టైటానిక్ వాడతో వేసిన సెట్ అందర్నీ అలరించింది. కాకినాడ పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలు ప్రదర్శనను తిలకించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బచ్చు శేఖర్, గోదావరి చాంబర్ అధ్యక్షుడు గ్రంధి నారాయణరావు, టిడిపి నగర అధ్యక్షుడు మల్లిపూడి వీరు, నిర్వాకుడు భాను తదితరులు పాల్గొన్నారు.

**2025 కి వీడ్కోలు పలుకుతూ....2026 కి స్వాగతం పలుకుతూ.......**

## విజయవాడ పశ్చిమ లో బుధవారం తెల్లారక ముందే పింఛన్లు పంపిణీ



**విజయవాడ పశ్చిమడిసెంబర్ 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని ప్రతి డివిజనుల్లో పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో బుధవారం వేడుకలా జరిగిం. 2025 సంవత్సరంకి వీడ్కోలు పలుకుతూ.......2026 సంవత్సరంకీ స్వాగతం పలుకుతూ... తెల్లారక ముందే పింఛన్లు పంపిణీ చేశారు. ఒకరోజు ముందుగానే పింఛన్లు అందుకున్న లబ్ధిదారుల్లో నూతన సంవత్సర నూతన సంవత్సర వేడుకలు వాతావరణం నెలకొం. వెన్నులో వణుకు పుట్టించే చలిలోనైనా తెల్లారక ముందే నూతన సంవత్సర కానుకగా అంంచిన ఎన్డీయే కూటమి ప్రభుత్వంకి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ వన్ ఏ ఈ 4 చిన్నపరెడ్డి బ్రహ్మానందరెడ్డి 149 వ సచివాలయం పరిధిలో ఇంటింటికీ తిరిగి పింఛన్లు అంంచారు

## ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్ టెన్నిస్ జట్లకు పతకాల పంటమిక్స్ టీమ్ విభాగంలో స్వర్ణ పతకం

**మిక్సిడ్ డబల్స్ లో చిన్మాస్, వైశాలిలకు రజత పతకం19వ జాతీయస్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్ టెన్నిస్ టోర్నీ**






**విజయవాడ పశ్చిమడిసెంబర్ 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఒడిశాలో 27 నుండి 31 వరకు జరిగిన 19వ జాతీయస్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ లో ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులు స్వర్ణ, రజత పతకాలను కైవసం చేసుకున్నట్లు ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డి.దిలీప్ కుమార్ తెలిపారు. మిక్స్ టీమ్ విభాగంలో పి.వి.చిన్మాస్, ఎన్.క్రిష్ ధరణ్ రెడ్డి, ఎస్.ఈశ్వర హితేష్, ఏ.ఎస్.వైశాలి, టి.సత్య శ్రీ, డి.ఆయాలతో కూడిన జట్టు స్వర్ణ పతకం సాధించగా మిక్సిడ్ డబల్స్ విభాగంలో పి.వి.చిన్మాస్, ఏ.శ్రీ వైశా (ఎన్టీఆర్ జిల్లా)ల జోడి రజత పతకం సాధించినట్లు పేర్కొన్నారు. ఐదు రోజుల పాటు జరిగిన ఈ ఛాంపియన్ షిప్ లో ఆంధ్రప్రదేశ్ బాలుర, బాలికల జట్లు ప్రాతినిత్యం వహించాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్వర్ణ, రజత పతకాలు సాధించిన క్రీడాకారులను అధ్యక్షులు వి.శ్రీనుబాబు, కోశాధికారి బి.నీరజ, తదితరులు అభినందనలు తెలిపారు

## 2026 కానుకగా ముందస్తు పింఛన్లు పంపిణీ చేసిన పశ్చిమ తహసీల్దార్ దాసరి రిబ్కారాణి



**విజయవాడ పశ్చిమడిసెంబర్ 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజక వర్గంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ 2026 ముందస్తు కానుక గా బుధవారం ఉదయమే పశ్చిమ తహసీల్దార్ దాసరి రిబ్కా రాణి పింఛన్లు పంపిణీ చేశారు. నూతన సంవత్సర శుభకాంక్షలు తెలియజేస్తు జనవరి 1 వ తారీకు ఇవ్వాల్సిన పింఛను ముందు రోజు అందజేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాలు మేరకు నారాచంద్రబాబు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్కళ్యాణ్ ఆదేశాలు మేరకు లబ్ధిదారులు అందరూ ముందు రోజే నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలి అని కుటమి ప్రభ ప్రభుత్వం ఈ నిర్ణయం వల్ల ప్రజలు అందరు చాలా ఆనందం గా ఉన్నారని విజయవాడ పశ్చిమ తహశీల్దార్ రిబ్కా రాణి అన్నారు.124 సచివాలయం పరిధలో దివ్యా అంగుడు బూసి రెడ్డి శ్రీను కి తహసీల్దార్ ఫించన్ అందజేశారు


## మద్యం అధిక ధరలపై చర్యలు తీసుకోవాలి ...పి.జి.ఆర్.ఎస్. లో పిర్యాదు

**కాకినాడ, డిసెంబర్ 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కాకినాడ జిల్లాలో సౌత్, నార్త్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో మద్యం దుకాణాల్లో ఎంఆర్పీ రేటుపై అదనంగా వసూలు చేసి అమ్మకాలు సాగిస్తున్నారు. దుకాణదారుల దోపిడీ అరికట్టి ఎమ్మార్పీ ధరకే మద్యం అమ్మకాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టరు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో సోమవారం బి.రమేష్ బాబు పిర్యాదు చేశారు. మద్యం అధిక ధరలు అమ్మడంతో మందుబాబుల జేబులకు చిల్లు పడడంతో పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంపై జిల్లా అధికారులు వెంటనే స్పందించి ఎమ్మార్పీకే విక్రయించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్ల ద్వారా ఏడాకి రూ.33 వేల కోట్లు పంపిణీ: యార్లగడ్డ

## రాష్ట్ర అభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**గన్నవరం : డిసెంబర్ 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్ర వ్యాప్తంగా వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు ఆర్థికంగా భరోసా కల్పించేందుకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల ద్వారా ప్రతినెలా రూ. 2,700 కోట్లు చొప్పున ఏడాకి రూ.33,000 కోట్లు అందచేస్తున్నట్లు ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ తెలిపారు. గన్నవరం మండలం బూతుమిల్లిపాడు గ్రామంలో బుధవారం ఉదయం ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను ఎమ్మెల్యే యార్లగడ్డ లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తూనే రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పయనింపజేస్తున్న ఘనత ముఖ్యమంత్రి




చంద్రబాబునాయుడుకు దక్కుతుందన్నారు. ఆయన తన పరిపాలన దక్షతతో రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని కొనియాడారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కృంచేందుకు విశాఖపట్నంను ఐటీ హాబ్ గా తీర్చి దిద్దుతున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోని విద్యా వ్యవస్థను గాడిలో పెడుతున్న మంత్రి లోకేష్ నిరుద్యోగులకు ఐటీ రంగంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పెద్ద ఎత్తున ఐటీ సంస్థలను తీసుకొస్తున్నారని గుర్తు చేశారు. రాష్ట్ర అభివృద్ధి చేయంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలందరూ మద్దతుగా నిలవాలని ఈ సందర్భంగా యార్లగడ్డ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గన్నవరం వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ గూడవ్ల నరసింహారావు, చిరుమామిళ్ల సూర్యం, గన్నవరం మండల టిడిపి అధ్యక్షులు గూడపాటి తులసి మోహన్, బూతిమిల్లిపాడు గ్రామ టిడిపి అధ్యక్షులు సవలం దినేష్, ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు, మూల్పూరి సాయి కళ్యాణి, బోడపాటి రవి, గుజ్జర్లపూడి బాబురావు, మేడేపల్లి రమ, బుస్సే నాగప్రసాద్ యనమదల సతీష్, పాలడుగు నాని, అన్నే హరికృష్ణ, పండేటి చిరంజీవి, గొంది నరేంద్ర, జనసేన పార్టీ నాయకులు చిమట రవివర్మ, పచ్చిపాల లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి స్వాగతం చెబుతూ ప్రతి కుటుంబంలో ఒక్కరూ ఎంటర్ ప్రెన్యూర్ గా ఎదగాలి

### ప్రజలకు ఎంపి కేశినేని శివనాథ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు




**విజయవాడ పశ్చిమడిసెంబర్ 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, వారి జీవితాల్లో కొత్త వెలుగులు రావాలని ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ఆకాంక్షించారు. విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు ఎంపి కేశినేని శివనాథ్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రతి కుటుంబం ఆర్థిక స్వావలంబన వైపు అడుగులు వేయాలంటే, ప్రతి ఇంటి నుండి ఒక ఎంటర్ప్రెన్యూర్ రావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు అందరికీ మార్గదర్శకమని అభిప్రాయపడ్డారు. యువతీ, యువకులు, మహిళలు, నిరుద్యోగులు జాతీయ గ్రామీణ స్వయం ఉపాధి హామీ పథకాన్ని ఉపయోగించుకుని స్వయం ఉపాధి రంగంలో ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. నూతన ఆలోచనలకు, ఆత్మవిశ్వాసానికి ఈ కొత్త సంవత్సరం ఒక పునా కావాలన్నారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టే విధంగా కృషి చేయటంతో పాటు , ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తానన్నారు. 2026 సంవత్సరం ప్రజలకు ఆనందాల సంవత్సరం కావాలని, ప్రతి ఇంటా సమృద్ధిగా సంపద, సుఖ సంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

## పింఛన్లు పంపిణీ చేసిన మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ షిరిన్



**చేజర్ల డిసెంబర్ 31 (వార్తాప్రభ)** మండల కేంద్రమైన చేజర్ల గ్రామం లో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు ఏపీ స్టేట్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీమతి షేక్ సల్మా షిరీన్ పెన్షన్లు పంపిణీ చేయడం జరిగిన. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెన్షన్ దారులకు నూతన సంవత్సరం సందర్భంగా ఒకరోజు ముందుగానే అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు షేక్ సిరాజుద్దీన్ పాల్గొని పింఛన్లు దారులకు నగదు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో చేజర్ల మండల ఆర్యవైశ్య అధ్యక్షులు పువ్వాడీ శ్రీనివాసులు మరియు చేజర్ల గ్రామ టిడిపి కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

## ఇంటింటికి పెన్షన్ పంపిణీ లో చైర్మన్ పొన్నం బాలాజీ...



**పెనుగంచిప్రోలు, డిశంబర్ 31( వార్త ప్రభ)** చలిని సైతం లెక్కచేయకుండా పెన్షన్ లబ్ధిదారులకు తెల్లవారుజాము నుంచే ఇంటింటికి వెళుతూ పింఛలను అందజేస్తున్నారు .గుమ్మడి దుర్రు గ్రామం లో కూటమినేతలు అంగన్వాడి, సచివాలయం సిబ్బంతో కసి ఇంటింటికి వెళ్తూ పెన్షన్లు పంపిణీ చేస్తున్నారు. లబ్ధిదారులు తెల్లారేసరికి పెన్షన్లు ఇంటికి రావడంతో ఆనందాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ పంపిణీ కార్యక్రమంలో మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు పోలంప్ల డ్యాం చైర్మన్ పొన్నం బాలాజీ పాల్గొన్నారు.

## రెండేళ్ళ పెన్షన్ నిరీక్షణ నెరవేరింది

**పెనుగంచిప్రోలు, డిశంబర్ 31( వార్త ప్రభ)** పెనుగంచిప్రోలు



గ్రామానికి చెంన గజ్జల తిరుపతమ్మ కల నేటికీ సాకారం అయ్యిం. గజ్జల తిరుపతమ్మ భర్త వెంకటేశ్వర్లు 2 సంవత్సరాల క్రితం మరణించాడు. అతను సామాజిక పెన్షన్దారుడు. మరి స్పౌజ్ కేసు క్రింద ఆమెకు పెన్షన్ రావాలి. కానీ రకరకాల కారణాలు, సాంకేతికపరమైన, ఖివిధానాలకు సంభంంచిన సమస్యలు ఇన్నాళ్లు అడ్డంకులు గా నిచాయి. దీనిని ఎలాగైనా చేదించాలని పట్టుదలతో మన గ్రామ యువ తెలుగుదేశం పార్టీ నాయకుడు గింజుప్ల గోపి ఇక్కడ వెలుగు ఆఫీస్ లో సమస్యను తెలుసుకొని, విజయవాడ వెలుగు ఆఫీస్ వారితో ఇక్కడ అధికారులను కోఆర్డినేట్ చేసి సమస్యను పరిష్కారం చేశారు. ఈ నెలనుండి ఆమెకు పెన్షన్ వస్తుం.ఆమె జీవితానికి కొంతైనా ఆసరా దొరికిం. ఈ పెన్షన్ చిన్నమొత్తం కావచ్చు. కానీ ఇలాంటి భరోసా పేదవారికి వరం. ఈ విషయంలో గింజుపల్లి గోపి చూపిన చొరవ అభినందనీయం పలువురు హర్షం వ్యక్త పరుస్తూనారు.

# ఒక్క రోజు ముందుగా పేదలకు పండగ

## టిడిపి నేత చింతల

**పెనుగంచిప్రోలు, డిశంబర్ 31( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల వెంకట సీతారామయ్య పెనుగంచిప్రోలు గ్రామంలో నిర్వహించిన భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం, దేశంలో ఎక్కడా లేని విధంగా ఇప్పటికే రూ.50 వేల కోట్లకు పైగా పింఛన్ల కోసం ఖర్చు చేయడం జరిగిం.డిసెంబర్ నెలకు గాను 63.12 లక్షల మం లబ్ధిదారులకు పింఛన్లు అంంచేందుకు రూ.2743 కోట్లు విడుదల చేశారు.సాధారణంగా ప్రతి నెల 1వ తేదీన పింఛన్ అందజేయాల్సి ఉన్నప్పటికీ, కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకుని ఒక రోజు ముందుగానే (డిసెంబర్ 31న) లబ్ధిదారుల ఇళ్ల వద్దే పింఛన్ పంపిణీ చేసే అవకాశాన్ని గౌరవనీయులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏర్పాటు చేశారు. పేదల జీవితాలకు ఆర్థిక భరోసా కృంచే ఈ పింఛన్ పంపిణీ కార్యక్రమం అత్యంత సంతృప్తిని



కలిగించే సంక్షేమ పథకం అని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇంటికి పింఛన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ పార్లమెంట్ అధికార ప్రతినిధి నల్లమోలు వర ప్రసాద్, నీటి సంఘం చైర్మన్ కర్ల నాగేశ్వర రావు, మైనార్టీ సెల్ నాయకులు మహమ్మద్ అజాద్, తదితరులు పాల్గొన్నారు.

# శోభాయమానంగా ఉరుసు మహోత్సవం మత సామరస్యానికి ప్రతీక

### హజ్రత్ సయ్యద్ షాబుఖారి దర్గా ఉరుసు మహోత్సవాలలో పాల్గొన్న ఎంపి చిన్ని ఎమ్మెల్యే కృష్ణప్రసాద్





**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 31(వార్తా ప్రభ ప్రతినిధి):** మత సామరస్యానికి ఉరుసు మహోత్సవాలు ప్రతీక అని విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ తెలిపారు. కొండప్ల మున్సిపాలిటీలో ఉన్న సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం హజరత్ సయ్యద్ షా బుఖారి బాబా వారి దర్గా 429వ ఉరుసు మహోత్సవాలలో భాగంగా మంగళవారం గంధం మహోత్సవం శోభయమానంగా నిర్వహించారు. ముజావర్ల ఇంటి నుండి ఊరేగింపుగా గంధం అర్ధరాత్రికి దర్గాకు చేరిం. బాబా వారికి సమర్పించిన అనంతరం భక్తులకు పంపిణీ చేశారు. విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్, జనసేన పార్టీ మైలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ అక్కల రామ్మోహన్రావు (గాంధీ) పాల్గొన్నారు. దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఉరుసు కమిటీ చైర్మన్ అల్తాఫ్ బాబా అతిథులను ఇస్లాం సాంప్రదాయ పద్ధతిలో ఆహ్వానించి, బాబా వారి ఆస్థానంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ కేసినేని శివనాథ్ మాట్లాడుతూ ఉరుసులో పాల్గొనటం చాలా ఆనందంగా ఉందన్నారు. ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా భక్తులు ఉరుసు మహోత్సవంలో పాల్గొనటం గొప్ప విషయమన్నారు. భక్తులకు ఉరుసు కమిటీ చైర్మన్ అల్తాఫ్ బాబా ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం (లంగర్) ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, ఇతర మత గురువులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# చంద్రబాబు సారధ్యంలో విధ్వంసం నుంచి వికాసం దిశగా ఎ.పి

### .రంగన్నగూడెంలో ప్రజల సేవలో ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించిన ప్రజా ప్రతినిధులు



**హనుమాన్ జంక్షన్, డిసెంబర్ 31(వార్తాప్రభ)**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారి సారధ్యంలోని కూటమి ప్రభుత్వం గత 18 నెలల్లో సంక్షేమం, అభివృద్ధితోపాటు సుపరిపాలనను అంంచిందని నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారి దశ దిశ నిర్దేశంతో గన్నవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావుగారి సూచనలతో ప్రజల సేవలో ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఉదయం బాపులపాడు మండలం, రంగన్నగూడెం గ్రామంలో పింఛనుదారులకు ఎన్.టి.ఆర్. భరోసా పెన్షన్లను పండుగ వాతావరణంలో ఇంటింటికి వెళ్ళి ప్రజా ప్రతినిధులు, టి.డి.పి. నాయకులు, సచివాలయం సిబ్బం అందజేశారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ కొత్త ఏడాది లబ్దిదారులకు మంచి జరగాలని కోరుకుంటూ ఒకరోజు ముందుగానే పింఛను సొమ్ము కూటమి ప్రభుత్వం అంస్తోందని, దేశంలో ఎక్కడాలేని విధంగా 50వేల కోట్లకుపైగా పింఛన్లకు ఖర్చు పెడుతున్నామని, డిసెంబరు నెలకుగాను 63.12 లక్షల మంకి పింఛను ఇచ్చేందుకు 2,743 కోట్లు విడుదల చేయటం జరిగిందని, బాపులపాడు మండలంలో 11,704 మంది పింఛనుదారులకు 4.98 కోట్లు, రంగన్నగూడెంలో 457 మంది పింఛనుదారులకు 20.43 లక్షలు పంపిణీచేయటం జరిగిందని అన్నారు. ఇకపై నూతన సంవత్సరంలో రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను రాజముద్రతోనే పంపిణి చేయనున్నట్లు వెల్లడించారు. ఇవన్నీ చంద్రబాబుగారి సుపరిపాలనకు నిదర్శనమని అన్నారు. పేదల జీవితాలకు ఆర్థిక భరోసా కల్పించే పింఛను పంపిణీ మాకు అత్యంత సంతృప్తిని కలిగించే సంక్షేమ కార్యక్రమం అని తెలియజేస్తూ... ప్రజలందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కసుకుర్తి రంగామణి, ఎం.పి.టి.సి. సభ్యులు పుసులూరు లక్ష్మీనారాయణ, పి.ఎ.సి.ఎస్. అధ్యక్షులు కనకవల్లి శేషగిరిరావు, మండల టి.డి.పి. కార్యనిర్వాహక కార్యదర్శి మొవ్వ వేణుగోపాల్, పంచాయితీ కార్యదర్శి పి. కృష్ణకాంత్, ఏ.ఎన్.ఎమ్. ఎమ్. విజయ కుమారి తదితరులు పాల్గొన్నారు.

# ఎనిమిదవ రోజుకి చేరుకున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ల నిరస



**నూజివీడు: డిసెంబర్ 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నూజివీడు ట్రిపుల్ ఐటీలో గత ఎనిమిదేళ్ల నుంచి పని చేస్తున్న తమకు ఇప్పటివరకు జీతాలు పెంచలేదని, తమకు న్యాయంగా ఇవ్వాల్సిన జీతం విషయంలో సత్వర నిర్ణయం తీసుకోవాలని కోరుతూ అసిస్టెంట్ ప్రొఫెసర్లు చేస్తున్న నిరసన దీక్ష 8వ రోజుకి చేరుకుం. ఉదయం నుంచి మొదలై సాయంత్రం వరకు వణికించే చలిలో సైతం దీక్షను కొనసాగిస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ల న్యాయమైన డిమాండ్ల పట్ల అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు. ఐ3 బ్లాక్ ముందు టెంట్ వేసుకుని శాంతియుతంగా నిరసన దీక్షను చేస్తామని కోరినప్పటికీ టెంట్ వేయడానికి విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులు ఒప్పుకోకుండా ఎన్నో ఆటంకాలు సృష్టించారు. అయినా అసిస్టెంట్ ప్రొఫెసర్లు వెనక్కి తగ్గకుండా ఎండను కూడా లెక్క చేయకుండా ఐ3 బ్లాక్ ముందున్న రోడ్డుపై కూర్చుని తన నిరసనను కొనసాగించారు. కొంతమం మెంటార్లు మద్దతు ప్రకటించారు. ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా వారు అసిస్టెంట్ ప్రొఫెసర్ల నుంచి సమాచారం తీసుకున్నారు. అనంతరం పరిపాలనాధికారికి వినతి పత్రం సమర్పించి నినాదాలు చేస్తూ సాయంత్రం వరకూ ఐ3 బ్లాకులో నిరసన దీక్ష చేశారు. ఉన్నతాధికారులు మొండి వైఖరిని విడనాడి సత్వరమే తమకు న్యాయం చేయాలని అసిస్టెంట్ ప్రొఫెసర్లు కోరారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ల శాంతియుత దీ శిబిరాన్ని సీఐటీయూ రాజు సందర్శించి సంఘీభావం తెలియజేసారు.

## సారా బట్టి పై మచిలీపట్నం ఈఎస్టీఎఫ్ దాడులు



**మచిలీపట్నం డిసెంబర్ 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం ఈఎస్టీఎఫ్ సిఐ, సిబ్బంది గోకవరం విఆర్ఓ అయిన శివ నాగ ప్రసాద్ తో కలిసి గోకవరం పంచాయతీ రెడ్డిపాలెం గ్రామంలో నాటు నారా తయారీ కేంద్రం పై దాడులు నిర్వహించారు. గ్రామ శివారు చెట్ల పొథల్లో నాటు సారా కాస్తున్న ఇద్దరు వ్యక్తులు బక్కావెంకటరెడ్డి ,పుల్లా బాలకృష్ణలను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 15 లీటర్ల నాటు సారాయిని స్వాధీనం చేసుకున్నారు. ఆ గ్రామంలో చుట్టుపక్కల పొదలలో నిల్వ చేయబడిన 300 లీటర్ల బెల్లం ఊటను అధికారుల సమక్షంలో ధ్వంసం చేశారు. సారా తయారు చేస్తున్న వ్యక్తులపై కేసు నమోదు చేసి మచిలీపట్నం ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించారని ఎక్సైజ్ సీఐ లక్ష్మణరావు తెలిపారు. ఈ దాడులలో హెచ్ సి జి శ్రీనివాసరావు కానిస్టేబుల్స్ వినయ్ , అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## చనిపోయిన ఆంబోతుకు ఘనంగా అంతిమయాత్ర.



**మచిలీపట్నం డిసెంబర్ 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం ఉంగి పాలెం లో మేళ తాళాలతో సాంప్రదాయపద్ధతిలో ఆంబోతు కు అంతిమయాత్ర నిర్వహించిన గో ప్రేమికులు. గత మూడు సంవత్సరాల క్రితం కోనేరు సెంటర్ వద్ద ఆంబోతు కా పై నుంచి లారి వెళ్లడంతో ఆంబోతుకు కాపై తీవ్ర గాయం అయింది. చికిత్స నిమిత్తం ఆంబోతును గన్నవరం పశువైద్య శాలకు తరంచి వైద్యులత చికిత్స అందించారు స్థానికులు. అప్పటి నుండి గో ప్రేమికుడు కొల్లు హరి పర్యవేక్షణలో ఉన్న గోవు గత రెండు రోజుల నుంచి పూర్తి అనారోగ్యం పాలై బుధవారం మృతి చెం. హిందూ సాంప్రదాయం ప్రకారం ఆంబోతు కి మేళతాళాలతో నగరంలో ఊరేగింపుగా అంతిమయాత్ర నిర్వహించిన గో ప్రేమికులు హిందూ సాంప్రదాయ సంస్కృతిని కాపాడే ప్రయత్నం ప్రతి ఒక్కరు చేయాలని విజ్ఞప్తి చేసిన గో ప్రేమికులు


## సమిష్టిగా కృషి చేద్దాంబ్యాంకు పురోభివృద్ధికి తోడ్పడదాం- నెట్టెం రఘురాం.

### కేడీసీసీ బ్యాంక్ మచిలీపట్నం ప్రధాన కార్యాలయం లో నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న కే డి సి సి బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం.



**మచిలీపట్నం డిసెంబర్ 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ నూతన సంవత్సరం ఆహ్వానం కోరుతూ ముందుగా కేక్ కట్ చేసి ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేడిసిసి బ్యాంక్ ప్రచురించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంకా ఈ ఆర్థిక సంవత్సరం మూడు నెలలు మిగిలి ఉందని, ఈ మూడు నెలల్లో బ్యాంకు రుణాలు వసూళ్లలో ప్రథమ స్థానంలో ఉండే విధంగా కృషి చేయాలి అన్నారు. అలాగే రైతులకు లోన్లు ఇచ్చే విషయం లో కూడా ఏడీసీసీ బ్యాంక్ ప్రథమ స్థానంలో ఉండాలని ఉద్యోగులను కోరారు. రానున్న కాలంలో మరింత ప్రగతిని సమిష్టిగా సాధిద్దాం అని తెలిపారు.. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంకు సీ.ఈ.వో ఎం. శ్యాం మనోహర్, డి.ఎం లు, డిజిఎంలు, మేనేజర్ లు, ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

## గొల్లపల్లిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ



**చేజర్ల డిసెంబర్ 31 (వార్తాప్రభ)** ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కార్యక్రమం రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సూచనతో మరియు ఆత్మకూరు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కిమ్స్ హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తాళ్లూరి గిరినాయుడు ఆదేశాలతో చేజర్ల మండలం గొల్లపల్లి గ్రామం నందు ఆ గ్రామం తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు 24 ఎల్ సోమశిల కాలువ చైర్మన్ ఉడతా హజరత్తయ్య పెన్షన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగినది. లబ్ధిదారులందరికీ పింఛను నగదును వారి చేతుల మీదగా అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒకరోజు ముందుగానే పింఛన్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. అలాగే పల్లెల్లో పింఛన్ల పండుగ వాతావరణం నెలకొందని కొత్త సంవత్సరం సందర్భంగా అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# రాష్ట్రంలో సుపరిపాలనకు పెద్దపీట

**రామరాజ్య స్థాపనే లక్ష్యంతమ ప్రభుత్వం దృఢ సంకల్పంతో పనిచేస్తుంది- రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం**



**అనుమసముద్రంపేట డిసెంబర్ 31 (వార్తాప్రభ)** పేటలో బుధవారం ఉదయం పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఎమ్మెల్సీ బీద రవిచంద్ర టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్‌రెడ్డితో కసి మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.రూ.4.50 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేశారు. 2.12 కోట్లతో కేజీబీవీ జూనియర్ కాలేజ్ భవనానికి శంకుస్థాపన చేశారు.43 లక్షలతో ల్యాబ్ గదులకు శంకుస్థాపన రూ.15లక్షలతో మెడల్‌స్కూల్ మరమ్మతులకు శంకుస్థాపన చేశారు. 42 లక్షలతో గ్రామ ఆరోగ్యకేంద్రం రూ.15లక్షలతో సీసీ రోడ్డు ప్రారంభించారు. 27లక్షలతో నూతన సీసీ రోడ్లకు శంకుస్థాపన, 50లక్షలతో జలజీవన్ మిషన్ పనులకు శంకుస్థాపన చేశారు. మహిళలకు దీపం పథకం కింద ఉచిత గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేశారు.సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించారు.ఉత్తమ టీడీపీ కార్యకర్తలకు అభినందన పత్రాలు పంపిణీ చేశారు.తొలుత ఏఎస్ పేట దర్గాను సందర్శించి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం ఎంపీ ఎమ్మెల్సీతో కలిసి నూతన సంవత్సర కానుకగా ఒక రోజు ముందుగానే పేదలకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పంపిణీ చేశారు. పేదలతో మమేకమై వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా స్థానిక కళ్యాణ మండపంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమానికి సీఎం చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నారని చెప్పారు.సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ మంత్రి నారా లోకేష్ రాష్ట్రంలో రామరాజ్యస్థాపనకు కృషి చేస్తున్నారన్నారు.పేదల సంక్షేమ కార్యక్రమాలే తమ ప్రభుత్వ ప్రధాన అజెండా అని అన్నారు.తల్లికి వందనం కింద 67.27 లక్షల మంది విద్యార్థులకు 15 వేల చొప్పున రూ.10,090 కోట్లు తల్లుల ఖాతాల్లో జమ చేశారని మత్స్యకార సేవలో కింద ఏడాది 20 వేలు అందజేస్తున్నారని. స్త్రీ శక్తి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నామని ఇప్పటివరకు ఈ పథకానికి రూ.1,144 కోట్ల వ్యయం చేశారన్నారు.దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం ప్రకటించారని దివ్యాంగులు ఎక్కడైనా పింఛను తీసుకునే అవకాశం కల్పిస్తున్నామని చెప్పారు.అన్నదాత సుఖీభవ కింద 46 లక్షల మం రైతులకు రెండు విడతల్లో రూ.6,310 కోట్లు జమ చేశారని ఇలాంటి ప్రభుత్వం మరొకటి లేదని చెప్పారు.2025 అంతా మంచి జరిగిందని ఇదే స్ఫూర్తితో 2026లో పరిశ్రమల స్థాపన మౌలిక వసతుల కల్పన ప్రాజెక్టులతో రాష్ట్ర అభివృద్ధి ప్రజల సంక్షేమాన్ని రెట్టించిన ఉత్సాహంతో మరింత ముందుకు తీసుకెళ్తామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు.అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు పాలన అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలన సాగిస్తున్నారని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు.ఏఎస్‌పేటలో కొత్త సంవత్సరం ఒక రోజు ముందుగానే వచ్చిందని పింఛన్ల పంపిణీతో ప్రజల ముఖాల్లో సంతోషం కనిపిస్తోందని న్నారు.ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకు రాష్ట్రంలో 68 లక్షల మంది పింఛను దారులకు రూ.50 వేల కోట్లు పెన్షన్ల కోసం వ్యయం చేశారని నెలకు రూ.2,750 కోట్లు ఖర్చు కేవలం పింఛన్ల కోసమే ఖర్చు చేస్తున్నారన్నారు.సీఎం చంద్రబాబు సహకారంతో అనుభవజ్ఞులైన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి రూ.4.5 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని చెప్పారు.నారా చంద్రబాబు లాంటి వ్యక్తి రాష్ట్రానికి సీఎంగా ఉండటం అందరి అదృష్టమని చెప్పారు.ఈ ఏడాది చివరి రోజు నాయబ్ రసూల్ దర్గాను సందర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని చెప్పారు.గత 10 ఏళ్ల క్రితం శంకుస్థాపన చేసిన వాటిని ఇప్పుడు పూర్తి చేయడం చూస్తే.. గత ప్రభుత్వం ఏం చేయలేదనది అర్థం అవుతోందని అన్నారు. ఎమ్మెల్సీ బీద రవిచంద్ర మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఘోరంగా ఉన్న రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దుతు న్నారని అన్నారు.దేశంలో ఇతర రాష్ట్రాలతో పోటీ పడేస్థాయికి తీసుకువచ్చారన్నారు. సంక్షేమం అభివృద్ధే ధ్యేయంగా ఈ 18 నెలల కాలం పూర్తి అయిందన్నారు.ప్రతిపక్షం తప్పుడు ప్రచారాలు చేస్తున్న నేపథ్యంలో ప్రతి కార్యకర్త గ్రామస్థాయిలో ప్రజల వద్దకు వెళ్లి ప్రభుత్వం చేస్తున్న మంచిని వివరించాలన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి నాగరాజాకుమారి సమగ్రశిక్ష ఏపీసీ వెంకటసుబ్బయ్య ఆర్డీవో పావని స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు

## ఐ మాస్టర్ యాపిల్ సర్వీస్ సెంటర్ శుభారంభం



**శేరిలింగంపల్లి,డిసెంబర్ 31 (వార్తాప్రభ):**కొండాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ ఏ బ్లాకు,చిరాక్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రక్కన, నూతనంగా ఏర్పాటు చేసిన ఐ మాస్టర్ ఆపిల్ సర్వీస్ సెంటర్ ను ముఖ్య అతిథిగా కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ విచ్చేసి తన చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా ఐ మాస్టర్ ఆపిల్ సర్వీస్ సెంటర్ యాజమాన్యం హరీష్ హర్ష కి శుభాకాంక్షలు తెలియజేసి,మరిన్ని శాఖలుగా విస్తరించి,వ్యాపారాభివృద్ధి కావాలని ఆకాంక్షించారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కార్పొరేటర్ హమీద్ పటేల్ తో బాటుగా సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా,భాస్కర్ ముదిరాజ్,హరీష్ రావు,ఉమర్,సమీర్ లాలా,ఆతిఫ్,మధు,హరీష్, శ్రీకాంత్,భరత్,వెంకటేష్,నిఖిల్, శ్రీనివాస్,అభిరామ్,తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ రెండో పెళ్లితో రోడ్డున పడ్డ తల్లి ఇద్దరు చిన్నారులు.

**న్యాయం కోసం ఝాన్సీ ఆర్తనాదం**

**.డబ్బు ఇస్తారు దారి చూసుకో అంటూ కొల్లేటి రాజకీయ పెద్ద ఒత్తిళ్లు**



**కైకలూరు డిసెంబర్ 31 (వార్తా ప్రభ)** కోపరేటివ్ బ్యాంకు ఉద్యోగి అహంకారం కైకలూరు నియోజకవర్గం, కైకలూరు మండలం వివాహ బంధాన్ని తృణప్రాయంగా భావిస్తూ, చట్టాలను సైతం లెక్కచేయకుండా అక్రమ రెండో పెళ్లి చేసుకున్న భర్త కారణంగా ఓ మహిళ ఇద్దరు చిన్న పిల్లలతో న్యాయం కోసం రోడ్డెక్కిన హృదయవిదారక ఘటన కైకలూరు నియోజకవర్గంలో చోటుచేసుకుంది.కైకలూరు మండలం, కొట్టాడ గ్రామ నివాసి సిద్ధాబత్తిన వీర శివాజీ కుమారుడు సిద్ధా బత్తిన జోషిబాబు కు, భూజబలపట్నం గ్రామానికి చెంన ఝాన్సీ తో 2019లో వివాహమైం. వివాహానంతరం కొన్ని గొడవలు ఉన్నప్పటికీ దాదాపు ఆరు సంవత్సరాల పాటు కాపురం కొనసాగిం.ఆ తర్వాత భార్యాభర్తల మధ్య తలెత్తిన విభేదాల కారణంగా ఝాన్సీ నాలుగు నెలల క్రితం తన పుట్టింటికి వెళ్లిపోయిం.ఈ దంపతులకు ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు. పెద్ద బాబు వయసు ఆరు సంవత్సరాలు, చిన్న బాబు వయసు నాలుగు సంవత్సరాలు. అయితే ఈ పరిస్థితుల్లోనూ భర్తగా బాధ్యత వహించాల్సిన సిద్ధాబత్తిన జోషిబాబు, భార్య జీవించి ఉండగానే వేరొక మహిళతో అక్రమ సంబంధం పెట్టుకుని, 29 డిసెంబర్ 2025న భీమడోలుకు చెందిన ఓ యువతితో రెండో వివాహం చేసుకున్నాడు.ఈ విషయం తెలుసుకున్న ఝాన్సీ, అదే రోజు భూజబలపట్నం గ్రామానికి చెంన కొంతమం బంధువులు, గ్రామ పెద్దలను వెంట తీసుకుని వెళ్లి తన భర్తను ప్రశ్నించిం. అయితే ఆమె మాట వినకుండా నిర్లక్ష్యంగా ప్రవర్తించడంతో, పాటు ఆమెపై ఆమెతో పాటు వచ్చిన పెద్దలు వారి బంధువులపై దాడి చేయడానికి ప్రయత్నించడంతో,ఝాన్సీ పోలీసులకు 100 నెంబర్ ద్వారా ఫిర్యాదు చేసిం. ప్రస్తుతం పోలీసులు ఈ వ్యవహారంపై విచారణ జరుపుతున్నారు.ఇదిలా ఉండగా, ఈ దంపతుల మధ్య గొడవలోకి కొల్లేరు ప్రాంతానికి చెందిన ఒక పెద్ద నాయకుడు జోక్యం చేసుకుని,“నీ భర్తతో సెటిల్మెంట్ చేసుకో× ఎంత డబ్బు కావాలంటే అంత ఇస్తారు.నీ దారిన నీవు వెళ్లిపో”అంటూ భార్య అయిన ఝాన్సీపై ఒత్తిడి తెస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఈ పరిస్థితిపై ఝాన్సీ తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ,“ఇద్దరు చిన్న పిల్లలతో నేను అనాథగా మారుతున్నాను. డబ్బుతో కాదు, న్యాయంతో జీవించాలి”అని కన్నీటి పర్యంతమవుతోంది.మరోవైపు, సిద్ధా బత్తిన జోషిబాబు ప్రస్తుతం పల్లెవాడ గ్రామ కోపరేటివ్ సొసైటీ బ్యాంకులో ఉద్యోగిగా పనిచేస్తుండగా, అతని తండ్రి అయిన సిద్ధా బత్తిన వీర శివాజీ కైకలూరు కోపరేటివ్ సొసైటీ బ్యాంకులో ఉద్యోగిగా ఉన్నారు. తమ ఉద్యోగ పరపతి, ఆర్థిక బలం, రాజకీయ పలుకుబడిని ఉపయోగించి కేసును నీరుగార్చేందుకు, తన కోడలైన ఝాన్సీకి అన్యాయం చేయాలని ప్రయత్నిస్తున్నారని ఆమె ఆరోపిస్తోంది.భర్త మాత్రమే కాదు, మామయ్య కూడా తనకు న్యాయం జరగకుండా అన్ని విధాలా అడ్డుకుంటున్నాడని ఝాన్సీ ఆరోపణలు చేయడం సంచలనంగా మారింది.ఈ నేపథ్యంలో ఝాన్సీ,పోలీసు శాఖ, మహిళా కమిషన్, జిల్లా అధికారులు జోక్యం చేసుకుని, తనకు మరియు తన ఇద్దరు పిల్లలకు న్యాయం జరిగేలా చూడాలని వేడుకుంటోంది.వివాహ చట్టాలను అతిక్రమించి రెండో పెళ్లి చేసుకున్న వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకుంటారా?కోపరేటివ్ బ్యాంకు ఉద్యోగులపై వచ్చిన ఆరోపణలపై శాఖాపరమైన విచారణ జరుపుతారా?డబ్బు, రాజకీయ ప్రభావం ముందు చట్టం నిలబడుతుందా?అనే ప్రశ్నలు ఇప్పుడు కైకలూరు నియోజకవర్గంలో తీవ్ర చర్చకు దారి తీస్తున్నాయి

## గ్రేటర్ విజయవాడకు కొండపల్లి కౌన్సిల్ లో ఆమోదం

**ఏకపక్ష తీర్మానాలపై వైసీపీ మండిపాటుసమావేశం నుండి వైసిపి వాక్ అవుట్**





**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 31 (వార్తా ప్రభ ప్రతిని):** గ్రేటర్ విజయవాడ ఏర్పాటుకు కొండపల్లి కౌన్సిల్ సమావేశం ఏకగ్రీవంగా ఆమోంచిం. కొండపల్లి మున్సిపల్ కౌన్సిల్ సమావేశం చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు అధ్యక్షతన బుధవారం కౌన్సిల్ హాల్ లో జరిగిం. మున్సిపాలిటీలో వివిధ పనుల నిమిత్తం శాశ్వతంగా ఉండేందుకు 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.26.50 లక్షలతో జేసీబీ కొనుగోలుకు ఆమోదం తెలిపారు. పట్టణంలో ఆరు అభివృద్ధి పనులకు 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.74 లక్షలు కేటాయించేందుకు తీర్మానించారు. సమావేశం నుంచి వైసీపీ వాకౌట్కౌన్సిల్ లో ప్రతిపక్ష సభ్యులకు విలువ లేదని, పాలకపక్షం ఏకపక్షంగా తీర్మానాలు చేస్తుందని వైసీపీ ఫ్లోర్ లీడర్ గుంజ శ్రీనివాసు ఆరోపించారు. బిల్లులు చేసుకోవడానికి తప్ప ప్రజా సమస్యలపై చర్చించడానికి కౌన్సిల్ సమావేశం జరగడం లేదన్నారు. దీనిపై టీడీపీ కౌన్సిలర్ చనమోలు నారాయణ కలుగజేసుకోవడంతో వైసీపీ ఫ్లోర్ లీడర్ మధ్య క్దొసేపు వాగ్వాదం జరిగిం. అనంతరం వార్డు పర్యటనల్లో వైసీపీ కౌన్సిలర్లకు సమాచారం ఎందుకు ఇవ్వడం లేదని, కౌన్సిలర్ లకు విలువ ఉందా? లేదా? అని ప్రశ్నించారు. అలాగే అభివృద్ధి కార్యక్రమాలకు వైసీపీ కౌన్సిలర్ లను ఆహ్వానించడం లేదన్నారు. ఇబ్రహీంపట్నంలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ వైసీపీ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని ఎందుకు తొలగించారని, తొలగిస్తే అన్ని ఫ్లెక్సీలను తొలగించాలి కదా! అని ప్రశ్నించారు. దీనిపై క్దొసేపు రగడ జరిగిం. వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాసరావు, కో – ఆప్షన్ సభ్యుడు షేక్ మహబూబ్ సుభాని కలుగజేసుకుని వైసీపీ ప్రభుత్వంలో టీడీపీ ఫ్లెక్సీలు కట్టనివ్వలేదన్నారు. అభివృద్ధి పనులకు కౌన్సిలర్ లను అధికారులు ఆహ్వానిస్తారని, వారు పిలవకపోయినా కౌన్సిలర్లకు బాధ్యత ఉండాలన్నారు. దీనిపై వైసీపీ ఫ్లోర్ లీడర్ గుంజ శ్రీనివాసు, వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాసరావు మధ్య వాగ్వాదం జరిగింది. కాగా గుంజ శ్రీనివాసును, వైసీపీని ఉద్దేశించి మున్సిపల్ చైర్మన్ చిట్టిబాబు చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ వైసీపీ సభ్యులు సమావేశాన్ని వాకౌట్ చేసి వెళ్లిపోయారు. అనంతరం టీడీపీ సభ్యులతో సమావేశాన్ని కొనసాగించారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కౌన్సిల్ హాలులో టీడీపీ కౌన్సిలర్ల మధ్య చైర్మన్ చిట్టిబాబు కేక్ కట్ చేశారు.

## పెన్షన్ పంపిణీ చేసిన శాసనసభ్యులు బోడె ప్రసాద్



**.కంకిపాడు /పెనమలూరు డిసెంబర్ (వార్త ప్రభ ప్రతినిధి)**పేదల సేవలో కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది, ఎన్టీఆర్ భరోసా ఎన్టీఆర్ పెన్షన్ల పంపిణీ ద్వారా అవ్వ తాతలు, వికలాంగులకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో బోడె ప్రసాద్ అన్నారు.పెనమలూరు నియోజకవర్గం లో కంకిపాడు, పెనమలూరు, ఉయ్యూరు మండలాల్లో ఒక్కరోజు ముందే నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ తెల్లవారుజాము నుంచి పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు. గోసాల, కాసరనేనివారి పాలెం గ్రామాలలో శాసనసభ్యులు బోడె ప్రసాద్ చేతుల మీదుగా అవ్వ,తాతలకు పెన్షన్ అందజేశారు. తాడిగడప మున్సిపాలిటీ, పోరంకి పద్మనాభపురం కాలనీ లో ఎమ్మెల్యే బోడె ప్రసాద్ తనయుడు టిడిపి యువ నాయకుడు బోడె వెంకటరామ్ పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని, పెన్షన్లు అందజేశారు.ఉయ్యూరు మండలం గండిగుంట గ్రామంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ కొండా ప్రవీణ్, మండల పార్టీ అధ్యక్షులు వెనిగళ్ళ కుటుంబరావు పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో, పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ఒక్కరోజు ముందుగానే నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ శాసనసభ్యులు బోడె ప్రసాద్ ఆదేశాలతో నియోజకవర్గంలో ఆయా గ్రామాలలో టిడిపి నాయకులు, కూటమి నాయకులు పెన్షన్లు పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కారు ప్రగతి పథంలో దూసుకెళ్తోంది

**మైలవరం నియోజకవర్గంలో పేదల సంక్షేమం కోసం రూ.429.60 కోట్లు,అభివృద్ధికి రూ.151.29 కోట్లు ఖర్చు చేశాం -విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు**



**మైలవరం డిసెంబర్ 31 :(వార్తా ప్రభ ప్రతినిధి):**రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కారు ప్రగతి పథంలో దూసుకెళ్తోందని స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ అన్నారు.మైలవరం పట్టణంలోని తమ కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మైలవరం నియోజకవర్గంలో పేదల సంక్షేమం కోసం రూ.429.60 కోట్లు, అభివృద్ధికి రూ.151.29 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు.ప్రధాని మోడీ ఆశీస్సులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ , మంత్రి నారా లోకేష్ సహకారంతో డబుల్ ఇంజిన్ సర్కారు ప్రగతి పథంలో దూసుకెళ్తోంద న్నారు.ఆరోగ్య శ్రీ వర్తించని వారికి సీఎం రిలీఫ్ ఫండ్ లేదా ఎల్.ఓ.సీ ల రూపేణా 12 కోట్ల రూపాయలు అందించామన్నారు.వివిధ శాఖల్లో అభివృద్ధికి రూ.151.29 కోట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. చెరువుల పునరుద్ధరణకు రూ.35 కోట్లు కేటాయించడంతో అన్ని చెరువుల్లో 100 శాతం నీరు ఉండడం ద్వారా అన్నదాతకు ఇబ్బందులు లేకుండా చేయగలిగామన్నారు. గ్రామాల్లో 31 కోట్ల రూపాయలతో సిమెంట్ రహదారులు నిర్మించినట్లు వెల్లడించారు. మరో 7.35 కోట్ల రూపాయలకు ప్రతిపాదనలు పంపగా అవి కూడా త్వరలో మంజూరు అవుతాయన్నా రు. 29 హెల్త్ సెంటర్ల నిర్మాణానికి 9.35 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఇవి టెండర్లు కూడా పూర్తయ్యాయని త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ రాజు బిటీ రహదారుల నిర్మాణానికి రూ.11.34కోట్లు మంజూరు అయినట్లు తెలిపా రు. మైలవరం నుంచి నూజివీడు ఆర్ అండ్ బి రహదారి అభివృద్ధికి 14.84 కోట్ల రూపాయలు మంజూరయ్యాయని, ఇందులో మొదటి దశలో రూ.6 కోట్లతో చేపట్టిన పనులు పూర్తికావచ్చా యన్నారు.విజయవాడ నుంచి కందులపాడు వరకు ఉన్న రహదారి అభివృద్ధికి మరమ్మత్తుల కు రూ.2 కోట్లు, కందులపాడు నుంచి గణపవరం వరకు రోడ్డు అభివృద్ధికి రూ.6.90 కోట్లు మంజూరు అయినట్లు స్పష్టం చేశారు. జి.కొండూరు నుంచి గంగినేని వరకు కేజీవై రహదారి అభివృద్ధి పనులు కూడా జరుగుతు న్నాయని తెలిపారు.వాటర్ పైప్లైన్ కారణంగా ఇక్కడ పనులు కొంత జాప్యం జరిగాయన్నారు. దీనికి కొత్త పైపులైనుకు నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేస్తున్నారన్నారు.గడ్డమణుగు నుంచి మునగపాడు బైపాస్ రోడ్డు, మైలవరం-వెల్లటూరు రోడ్డు అభివృద్ధికి కూడా చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. కొండపల్లి మున్సిపాలిటీలో రూ.55 కోట్లతో ఇంటింటికి నీటికుళాయి పనులు ప్రారంభిస్తామన్నారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం సరైన నిర్ణయాలు తీసుకునే క్రమంలో కలిసి వస్తే ప్రతిపలను స్వాగతిస్తానన్నారు. నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్ర పోషించాలని ప్రతిపక్ష పార్టీలకు సూచించారు. దిగజారి విమర్శిస్తే దానికి తగినట్లుగా తమ స్పందన ఉంటుందన్నారు.కూటమి డబుల్ ఇంజన్ సర్కారు కేంద్ర ప్రభుత్వ సహకారంతో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా సాగుతుంద న్నారు.ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో ప్రతికూల పరిస్థితుల్లో సైతం ఆపన్నులకు అండగా ఉందన్నారు.గత ప్రభుత్వ హయాంలో గుంతలతో అస్తవ్యస్తంగా మారిన రోడ్లు కూటమి ప్రభుత్వ చొరవతో ఇప్పుడు ప్రయాణానికి అనువుగా మారుతున్నాయన్నారు. పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా అన్ని వర్గాల వారికి ఈ ప్రభుత్వంలో న్యాయం జరుగుతుంద ని ఎమ్మెల్యే వెల్లడించారు.

## బుద్ధప్రసాద్ చొరవతో అర్చకలకు వంశపారంపర్య ధృవీకరణ పత్రాలు జారీ.



**అవనిగడ్డ: డిసెంబర్ 31(వార్తాప్రభ ప్రతినిధి)** అవనిగడ్డలోని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి వారి దేవస్థాన అర్చకస్వాములకు వంశపారంపర్య ధ ృవీకరణ పత్రాలను ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అందచేశారు. బుధవారం సాయంత్రం అవనిగడ్డలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా వంశపారంపర్య అర్చక స్వాములు ఈ పత్రాలు అందుకున్నారు. 2023లో ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలను జిల్లా సహాయ కమిషనరుకు పంపగా ఉత్తర్వులు అప్పట్లోనే 2023 నవంబరు 15వ తేదీన జారీ చేసి ఉన్నారు. కానీ ఆ పత్రాలను అప్పటినుంచి అర్చక స్వాములకు జారీ చేయకపోవడంతో అర్చక స్వాములు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేశారు. ఈ సమస్య పరిష్కారానికి అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ చొరవ చూపి క ృషి చేయటంతో సంబంధిత ఉత్తర్వులు ప్రస్తుత సహాయ కమిషనర్ ఎన్.వి.సాంబశివరావు ఆలయ ఈఓ యార్లగడ్డ శ్రీనివాసరావుకు అందచేశారు. ఆయా పత్రాలను ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ అర్చక స్వాములకు అందజేయడంతో సమస్య పరిష్కారం అయింది.

## ఉపాధ్యాయులు ఆవుల రాంబాబు కు ఘన సన్మానం.



**పెనుగంచిప్రోలు, డిశంబర్ 31( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు మండలం లోని శనగపాడు ఎంపీపీ ఎస్ పాఠశాలలో పనిచేస్తున్న ఆవుల రాంబాబు ఉద్యోగ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న పెనుగంచిప్రోలు మండల విద్యాశాఖ అధికారులు వెంకయ్య , రవీంద్ర, వీరిద్దరూ రాంబాబు సన్మాన కార్యక్రమం లో మాట్లాడుతూ ఆవుల రాంబాబు ఎంతోమంకి ఆదర్శప్రాయాలు అని తన 27 సంవత్సరాల ఉద్యోగంలో ఎంతో నేర్పు సహనం పనిచేసే ఎంతోమం విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దారని కొనియాడారు,ఈ కార్యక్రమంలో ముల్లపాడు హైస్కూల్ క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు వి సుందర రావు, శనగపాడు స్కూల్ ప్రాదా నోపాధ్యాయులు బి వెంకటేశ్వర్లు పిఆర్టియు నాయకులు మరి ప్రభాకర్, పచ్చల సునీల్ కుమార్, చాట్ల నిరంజన్, షేక్ నజీర్, షేక్ కరీముల్లా, కే నరేష్, ఉపాధ్యాయులు శ్రీనివాస్ నాయక్ లత జనార్ధన్ సీఆర్పీలు జే చిన్న గోపాలరావు డి బాబు, సిహెచ్ సాంబశివరావు, ఎం ఆంజనేయులు, డేటా ఎంట్రీ చంల్ కుమార్, మెసెంజర్ గిరి పాల్గొన్నారు.

## ఘనంగా కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ జన్మదిన వేడుకలు



**రంగారెడ్డి డిసెంబర్ 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)** బోయిన్పల్లి కార్పొరేటర్ ముద్ద నరసింహ యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బీసీ కులాల ఐక్యవేక రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ ముద్దం నరసింహ యాదవ్ ప్రతినిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజల ప్రజాసేవ చేస్తూ ప్రజలకు ఏ కష్టం వచ్చినా అన్నా అంటే నేనున్నా అని పలికే నాయకుడు ముద్దం నరసింహ యాదవ్ ను భగవంతుడు ఆయురారోగ్యాలు సుఖసంతోషాలతో ఆనందంగా జీవించాలని బేరి దీవించారు.మునుముందు మరెన్నో ఉన్నత పదవులు రావాలని మనస్ఫూర్తిగా శ్రీకృష్ణ భగవానుని వేడుకుంటున్నామన్నారు. అదేవిధంగా బుధవారం ఆయన పుట్టినరోజు సందర్భంగా ఎంతోమంకి దాదాపు 1000 మంకి పైగా కంటి పరీక్షలు చేసి అద్దాలు మరి అదేవిధంగా కంటిలో సమస్యలు ఉన్నవారికి ఆపరేషన్ కూడా చేస్తామని చెప్పడం జరిగిందన్నారు. కంటి చూపు సరిగా లేని వారికి డాక్టర్ల తోటి పరీక్షలు చేయించి అద్దాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిం. ప్రతినిత్యం ప్రజల సమస్యలపై పోరాటం చేస్తున్న నాయకుడు ముద్దం నరసింహ యాదవ్ జన్మదిన శుభాకాంక్షలు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో భేరి రామచందర్ యాదవ్, మహేందర్ యాదవ్, బిల్డర్ కృష్ణారావు బిసి నాయకులు, సాఫ్టేర్ త్రినాథ్ యాదవ్, పెరుగు రమేష్ యాదవ్, గడ్డం కృష్ణ యాదవ్, ఎద్దుల రాజు యాదవ్, ఒగ్గు కృష్ణ యాదవ్, ముద్దం ఆనంద్ యాదవ్, నరేందర్ యాదవ్, రాగం నాగేందర్ యాదవ్, కర్రె జంగయ్య యాదవ్, బర్రె యాదయ్య తదితరులు పాల్గొన్నారు

## రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బోడె ప్రసాద్



**కంకిపాడు/పెనమలూరు, డిసెంబర్ (వార్త ప్రభ,ప్రతినిధి)**గ్రామాలలో రహదారుల అభివృద్ధి చేయడంతో ప్రజలకు ప్రయాణ సౌకర్యాలు మెరుగవుతాయని రహదారి శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు.పెనమలూరు నియోజకవర్గం, కంకిపాడు మండలం, కాసరనేనివారి పాలెం గ్రామం నుండి వణుకూరు, మద్దూరు మీదగా వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డును సుమారు కోటి నలభై లక్షల రూపాయల నిధులతో నిర్మించే నూతన రహదారి పనులకు శాసనసభ్యులు బోడె ప్రసాద్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రహదారులని అధ్వానంగా ఉంటే, కూటమీ ప్రభుత్వం వచ్చి 18 నెలల్లో నియోజకవర్గంలో 200 కోట్ల నిధులతో రహదారుల రూపురేఖలు మార్చామన్నారు. అభివృద్ధితోపాటు, సంక్షేమాన్ని కూడా ప్రజలకు అందే విధంగా కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ,కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# ఆత్మీయ పలకరింపులతో పింఛన్లు.. పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాము



గుడివాడ,డిసెంబర్ 31 (వార్తాప్రభ) : స్థానిక 16, 18 వార్డుల్లో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాము బుధవారం ఉదయం పాల్గొన్నారు. నూతనంగా మంజూరైన పెన్షన్లతో పాటుగా పలువురు లబ్ధిదారులను ఆత్మీయంగా పలకరిస్తూ ఎమ్మెల్యే రాము ఎన్టీఆర్ భరోసా పెన్షన్ నగదును పంపిణీ చేశారు. నూతన పెన్షన్ నగదు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే రాము మరియు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ గుడివాడ అభివృద్ధికి ప్రజలు ఇస్తున్న మద్దతు చూస్తుంటే నాకు ఎంతో ఉత్సాహంగా ఉందన్నారు. సీఎం చంద్రబాబు ప్రణాళిక ప్రకారం కొత్త పెన్షన్ల మంజూరును నిరంతర ప్రక్రియగా చేయడమే కాకుండా, వితంతు పెన్షన్ల ప్రక్రియను సులభతరం చేశారన్నారు. ప్రజల మధ్య ఉంటూ.. ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు మనం వారిని ఆదుకోవాలన్న సీఎం చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా గుడివాడ నియోజకవర్గంలో పర్యటిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, మున్సిపల్ కమిషనర్ ఎస్ మనోహర్, టిడిపి నాయకులు డాక్టర్ గోర్జి సత్యనారాయణ, చేకూరు జగన్మోహన్రావు, యార్లగడ్డ సుధారాణి, అల్లాడ శ్రీనివాస్, కంచర్ల సుధాకర్, ఇమ్మానుయేలు, గూడూరు సురేంద్ర, జనసేన నాయకులు గుండు వెంకట్రావు, మొగసాల శ్రీను, గణపతి రమేష్, ద్రోణాదుల కుమార్, సచివాలయ ఉద్యోగులు, మున్సిపల్ సిబ్బంది, స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో శ్రీ అమ్మవారి గ్రామోత్సవం



గుడివాడ,డిసెంబర్ 31 (వార్తాప్రభ) : స్థానిక కాకర్ల వీధిలో వేంచేసి ఉన్న రుక్మిణి సహిత సత్యభామ శ్రీ వేణుగోపాలస్వామి వారి దేవస్థానము నందు ధనుర్మాస మహోత్సవములలో భాగంగా ముక్కోటి ఏకాదశీ సందర్భంగా జరిగిన ఉత్తర ద్వార దర్శనం వేడుకలు ఘనంగా ముగిశాయి. ఈ క్రమంలో బుధవారం ఉదయం గ్రామోత్సవం ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం చైర్మన్ అంగడాల సత్యప్రసాద్ (సతీష్), ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కందుల వేణుగోపాలరావు లు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం స్వామివారి ఉత్తర దర్శనం అనంతరం రుక్మిణి, సత్యభామ సమేత వేణుగోపాల స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి నగరోత్సవం నిర్వహించడం ఆనవాయితీ అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు మరీదు సీతారామయ్య, కాజా శ్రీనివాస్, కొల్లిపర ఆంజనేయులు, తిల్లాన్ చంద్రశేఖర్, మునగ దుర్గా పద్మజ, పతకమూరి శాంతి మరియు భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# కలగర గ్రామంలో పింఛన్ పంపిణీ చేసిన గరిమెళ్ళ బ్రదర్స్




విస్సన్నపేట,డిసెంబర్ 31 (వార్తాప్రభ) : స్థానిక మండలంలోని కలగర గ్రామంలో గరిమెళ్ళ బ్రదర్స్ భాస్కరరావు లోకేశ్వరావులు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేశారు.

**నోటీసు**

**మహారాజశ్రీ 2వ అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్), విజయవాడ వారి కోర్టు**

I.P. No. 10 of 2024

Between :-

తోకల ఇస్సాక్ ... పిటిషనర్

AND

వేము దుర్గా రావు మరియు 5 ఇతరులు ... రెస్పాన్డెంట్స్

1. వేము గోవిందులు, తండ్రి : వెంకటేశ్వరరావు, వయసు : 49 సం.లు, డోర్ నెం. 3-178, ఉప్పులూరు గ్రామం, కంకిపాడు మండలం, కృష్ణా జిల్లా. ... 2వ రెస్పాన్డెంట్
2. ఊసల ప్రశాంతి, భర్త : ప్రకాశ రావు, వయసు : 44 సం.లు., కేసరపల్లి గ్రామం, గన్నవరం మండలం, కృష్ణా జిల్లా. ... 5వ రెస్పాన్డెంట్
3. జల్ది సునీత, భర్త : ధనరాజు, వయసు : 41 సం.లు., ఉప్పులూరు గ్రామం, కంకిపాడు మండలం, కృష్ణా జిల్లా. ... 6వ రెస్పాన్డెంట్

మీరు పై దావాలో 2వ, 5వ మరియు 6వ రెస్పాన్డెంట్స్ అయి ఉన్నారు. పై దావా మీ హాజరు కొరకై 23-01-2026వ తేదిన వాయిదా అయి ఉన్నది. ది. 23-01-2026న మీరు స్వయముగా కానీ లేదా వకీలు గారి ద్వారా కానీ ఉదయం 10 గంటల 30 నిమిషములకు **మహారాజశ్రీ 2వ అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్), విజయవాడ వారి కోర్టు** నందు హాజరు కావలయును. లేని యెడల, పై దావా మీ పరోక్షములో తీర్మానం చేయబడును. ఈ నోటీసు **మహారాజశ్రీ 2వ అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్), విజయవాడ** వారి కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం జారీ చేయటమైనది.

**వాయిదా తేది : 23-01-2026**

(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

**సుంకర రాజేంద్ర ప్రసాద్**

**బొమ్మసాని రవి**

న్యాయవాదులు

విజయవాడ.

31-12-2025

**నోటీస్**

**మహారాజశ్రీ 2వ అడిషనల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్), విజయవాడ వారి కోర్టు**

I.A. No. 185/2025

In

O.S. No. 303/2009

Between :-

గోపిశెట్టి వెంకట రాజ్యలక్ష్మి మరియు ఒకరు ... పిటిషనర్స్ /డిఫెన్డెంట్స్ 4 & 5

మరియు

కొంపల్లి జె. లక్ష్మి తులసి మరియు ముగ్గురు ... రెస్పాండెంట్స్ /1 to 3

పైన తెలిపిన దావాలో మొదటి రెస్పాండెంట్ అయిన కొంపల్లి జె.లక్ష్మి తులసి గారికి బేటా కట్టి నోటీస్ పంపినా గాని వారు కోర్టుకు హాజరు కానందున, కోర్టు వారి ఆర్డరుపై సదరు కొంపల్లి జె.లక్ష్మి తులసి, W/o. నాగేశ్వరరావు, వయసు సుమారు 65 సంవత్సరములు, డోర్ నెం. 7-82/1, కామయ్యతోపు, పెనమలూరు మండలం యొక్క హాజరు నిమిత్తం ది. 21-01-2026 వ తేదిన వాయిదా వేయటమైనది.

కావున సదరు కొంపల్లి జె.లక్ష్మి తులసి గారు సదరు తేదిన సదరు కోర్టులో ఉదయం 10-30 గంటలకు స్వయంగా గాని, అడ్వకేట్ గారి ద్వారా గాని హాజరై మీకు అభ్యంతరాలు ఏమైన ఉన్న యడల తెలుపగలరు. అలా రాని యడల, మీకు దావాలో తెలుపుకొనుటకు ఏమియు అభ్యంతరాలు లేవని భావించి మీ పరోక్షంగా కేసు తీర్మానించబడుతుందని తెలియ పరచటమైనది.

**వాయిదా తేది : 21-01-2026**

ఇట్లు

**ఆలూరి సుధాకరరావు**

అడ్వకేట్

మారుతీనగర్, విజయవాడ-4.

సెల్ : 9392133535.

31-12-2025

# ప్రజలు ఆశతో ఇచ్చే ప్రతి వినతిని తీసుకుని వేగవంతంగా పరిష్కరించాలి

- ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా సమస్యల పరిష్కారం
- ప్రజాసేవల్లో నాణ్యత, పారదర్శకత, జవాబు దారీతనం తప్పనిసరి
- సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేదిలేదు
- ప్రజాదర్బారులో మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు






మైలవరం,డిసెంబర్ 31 (వార్తాప్రభ) : ప్రజలు ఎంతో ఆశతో ఇచ్చే ప్రతి వినతిని తీసుకుని వేగవంతంగా పరిష్కరించా ల్సిన భాద్యత అధికారులపై ఉందని స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు అన్నారు. మైలవరం పట్టణంలోని తన కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ ప్రజదర్బారు నిర్వహించారు.ప్రజల నుంచి వినతులను ఎమ్మెల్యే స్వయంగా స్వీకరిస్తూ, సమస్యల స్వభావాన్ని నేరుగా తెలుసుకుని తక్షణమే పరిష్కార చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇచ్చిన ప్రతి వినతిపై ఏ శాఖకు సంబంధించిందో, ఆ శాఖ అధికారులు ఎంతవరకు స్పందించారో, సమస్య పరిష్కారంలో తీసుకున్న చర్యలు ఏమిటో, ఒకవేళ జాప్యం చోటు చేసుకుంటే దానికి గల కారణాలు వివరంగా సమీక్షించారు. వివిధ సమస్యలపై 65 మంది అర్జీలను సమర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా వారి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ యంత్రాంగం నిరంతరం కృషి చేయాలన్నారు.ప్రజాసేవల్లో నాణ్యత, పారదర్శకత, జవాబుదారీతనం తప్పనిసరిగా ఉండాలన్నారు.సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పని చేయాలని, ప్రతి వినతికి పరిష్కారం దొరికే వరకు పర్యవేక్షణ కొనసాగిస్తా మని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు స్థానిక కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మద్దతుతో కొత్త సంవత్సరంలో మరింత అభివృద్ధి

- గుడివాడలో బ్యూటిఫికేషన్ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే రాము..
- కూటమి ప్రభుత్వంలో గుడివాడ అభివృద్ధికి రూ.237.65 కోట్లు మంజూరు..






గుడివాడ,డిసెంబర్ 31 (వార్తాప్రభ) : గుడివాడ ప్రజలిస్తున్న మద్దతుతో కొత్త సంవత్సరంలో మరింత అభివృద్ధి సాధిస్తానని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గుడివాడ పట్టణంలోని రాజ బాపయ్య చౌక్ వద్ద నుండి ఎజికె స్కూల్ సెంటర్ వరకు జరుగుతున్న బ్యూటిఫికేషన్ పనుల్లో భాగంగా.. ఎజికె స్కూల్ వద్ద నిర్మాణం పూర్తి చేసుకున్న ఐ లవ్ గుడివాడ ఫోటో పాయింట్ ను కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మంగళవారం రాత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మీడియాతో మాట్లాడుతూ.. గత పాలకులు సమస్యలను సృష్టించి వాటిని రాజకీయ లబ్ధికి వినియోగించుకునే వారని, కూటమి ప్రభుత్వం వచ్చేనాటికి పట్టణంలో భయానకంగా ఉన్న అనేక సమస్యలను పరిష్కరించామన్నారు. నియోజకవర్గంలో రోడ్లు, తాగునీటి, రైతాంగ వ్యవస్థల్లో స్పష్టమైన మార్పు తీసుకొచ్చామన్నారు. గత ప్రభుత్వం మాదిరి దోపిడీకి ప్రాధాన్యత ఇవ్వకుండా ప్రజల డబ్బును ప్రజల కోసం ఖర్చు చేస్తున్నామన్నారు. రెండు దశాబ్దాలుగా నియోజకవర్గ వ్యాప్తంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి ఇప్పటివరకు కూటమి ప్రభుత్వం రూ.237.65 కోట్లు మంజూరు చేసిందని చెప్పారు. పార్టీలకతీతంగా గుడివాడలో ప్రజలు ఇస్తున్న మద్దతుతో నాలో మరింత ఆత్మ సైర్యం పెరిగిందని, కొన్ని సమస్యలు పరిష్కరించడంలో సాంకేతిక కారణాలతో ఆలస్యమైన, వాటిని కచ్చితంగా పరిష్కరిస్తామని ఆయన చెప్పారు. ముఖ్యంగా గతానికి భిన్నంగా నేడు ప్రజల్లో చైతన్యం వచ్చిందని, మనకు అభివృద్ధి కావాలి అని ప్రజలు దృఢంగా కోరుకుంటున్నారని, వారి మద్దతుతో మరిన్ని నిధులు తీసుకువచ్చి ప్రజా సమస్యలు పరిష్కరిస్తానని ఆయన పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, మున్సిపల్ కమిషనర్ ఎస్ మనోహర్, ఎం ఈ ప్రసాద్, మార్కెట్ యార్డ్ చైర్మన్లు చాట్రగడ్డ రవికుమార్, పొట్లూరి రవి, గుడివాడ రూరల్ మండలాల టిడిపి అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళి, టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, డాక్టర్ గోర్జి సత్యనారాయణ, చేకూరు జగన్మోహన్రావు, పంద్రాజు సాంబయ్య, కడియాల గణేష్, నిమ్మగడ్డ సత్యసాయి, మహమ్మద్ రఫీ, నెరుసు కాశీ, బొంబాయి శ్రీను, గోకవరపు సునీల్, వసంతవాడ దుర్గారావు, కంచర్ల సుధాకర్, షేక్ ఇబ్రహీం, జోన్స్ దయానంద్, పొట్లూరి కృష్ణారావు, యార్లగడ్డ సుధారాణి, సిరిపురం తులసీరాణి, రామిధేని వేణుబాబు, సయ్యద్ జబీన్, పోలాసి ఉమా.. జనసేన నాయకులు మజ్జి శ్రీనివాస్, సాయన రాజేష్, ఇంటూరి గజేంద్ర, వేమూరి త్రినాథ్, నాగూరు, వెంకట్ సాయి పవన్, బాను, పట్టణ పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సమాజ నిర్మాణానికి కృషి : డిఎస్పి ధీరజ్ వినీల్

–గుడివాడ రూరల్ పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీ చేపట్టిన డిఎస్పి..




గుడివాడ,డిసెంబర్ 31 (వార్తాప్రభ) : గుడివాడ రూరల్ మండలం పోలీస్ స్టేషన్ ను గుడివాడ డిఎస్పి ధీరజ్ వినిల్ బుధవారం వార్షిక తనిఖీ చేపట్టారు. తనిఖీలో భాగంగా స్టేషన్ లో ఇబ్బంది వివరాలను చంటిబాబు తెలిపారు. అనంతరం రూరల్ సీఐ సోమేశ్వర రావుతో కలిసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మీడియాతో మాట్లాడుతూ.. గడచిన ఏడాది కాలంలో నేరాల నియంత్రణలో గుడివాడ రూరల్ పోలీస్ స్టేషన్ ప్రగతిని పరిశీలించినట్లు చెప్పారు. 2025లో మండల పరిధిలో మహిళా వేధింపులు 10 శాతం తగ్గాయి అన్నారు. గంజాయి మిత్రులను అరికట్టడంతో పాటుగా, 90 శాతం కేసుల్లో రికవరీ చేసినట్లు చెప్పారు. ఉత్తమ సమాజానిర్మాణానికి పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. గ్రామాల్లో నిరంతర పర్యవేక్షణ ఉండేలా ప్రతి చోటా సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని, డ్రోన్ కెమెరాలతో మారుమూల ప్రాంతాల్లో సైతం నిఘా ఉంచినట్లు డిఎస్పీ తెలిపారు. సమస్యలు తలెత్తినప్పుడు ముందస్తు చర్యలు తీసుకోవడంతో పాటుగా, రోడ్లపై ప్రమాదాలు నియంత్రణకు అనేక చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. టిడ్కో కాలనీలో ఔట్ పోస్ట్ ఏర్పాటు చేసామన్నారు. శుభాకాంక్షలు పేరుతో వచ్చే లింకులపై అవగాహన కలిగి ఉండాలని.. సైబర్ మోసాల బారిన పడకుండా ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని డిఎస్పీ ధీరజ్ వినీల్ విజ్ఞప్తి చేశారు. తొలుత తనిఖీకి వచ్చిన డిఎస్పి కు రూరల్ పోలీసులు గౌరవ వందనం చేశారు.

# డాక్టర్.డి.ధాత్రి కుమారికి ఉత్తమ జాతీయ సేవా పథకం



గుంటూరు,డిసెంబర్ 31 (వార్తాప్రభ) : 2024-2025 సంవత్సరానికి సంబంధించి ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలశీయ పరిధిలో ప్రధానం చేసే యూనివర్సిటీ స్థాయి ఉత్తమ జాతీయ సేవా పథకం కార్యక్రమ నిర్వహణ అధికారి గా ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి), గుంటూరు కు చెందిన తెలుగు అధ్యాపకురాలు జాతీయ సేవా పథకం యూనిట్-2 కార్యక్రమ నిర్వహణ అధికారి డా.డి. ధాత్రి కుమారిని వరించింది. ఎన్ ఎస్ ఎస్ కార్యక్రమాలలో వారు చేసిన సేవలు స్వచ్ఛ భారత్, రక్తదానం ఆవశ్యకత, దత్తత గ్రామంలో ప్రత్యేక శిబిరాలు నిర్వహణ, మత్తు పదార్థాలు వాడకం వలన కలిగే నష్టాల గురించి అవగాహనా ర్యాలీలు, ప్లాస్టిక్ వాడకం గురించి సమాజ అవగాహనా సదస్సులు, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల పథకాల గురించి విద్యార్థులకు తెలియచేయటం, మహిళా సాధికారత గురుంచి విద్యార్థులకు ప్రేరణాత్మక తరగతులు నిర్వహించడం, మొక్కలు నాటే కార్యక్రమాలు చేయడం, అంతే కాకుండా మొక్కలు మానవాళికి జీవనా దారాలు ఎలా అవుతాయో సమాజానికి తెలియచేయడం, విద్యార్థిని లలో బాల్య వివాహాలు గురించి అవగాహన కలిగించి,వాటికి దూరంగా ఉంచి చదువు పట్ల ఆసక్తి కలిగించేలా చేయడం, యూత్ పార్లమెంట్ వంటి పోటీలకు విద్యార్థులు పాల్గొనేలా వారిని ప్రోత్సాహించడం, యోగ, ధ్యానం కు సంబంధించి విద్యార్థులకు శిక్షణ ఇప్పించడం, నేషనల్ ఇంటిగ్రేషన్ శిబిరాలలో విద్యార్థులు పాల్గొనేలా చేయడం,గ్లోబల్ యూత్ సమ్మెట్ అంతర్ జాతీయ కాన్ఫరెన్స్ లకు విద్యార్థులు పాల్గొనే లా చేయడం, వివిధ సామాజిక సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎన్ ఎస్ ఎస్ సెల్ వారి ఆధ్వర్యంలో ఉపకులపతి ప్రొఫెసర్. కె. గంగాధర రావు గారి చేతుల మీదుగా పురస్కారం ప్రధానం చేశారు. బెస్ట్ ఎన్ ఎస్ ఎస్ అధికారి పురస్కారం అందుకున్న సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డా. వి ఆర్. జ్యోత్స్న కుమారి, అకడమిక్ కోఆర్డినేటర్ శ్రీమతి పి.నిర్మల కుమారి, తెలుగు శాఖాధిపతి డా.ఎన్. విజయలక్ష్మి, తెలుగు అధ్యాపకులు డా. యస్. దివిజాదేవి, సహ ప్రోగ్రాం ఆఫీసర్లు శ్రీమతి. కె. సుబ్బరత్నమ్మ , ఇతర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అందరూ అమెను అభినందించారు.

# రాష్ట్ర ప్రజలకు 2026 నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మంత్రి అచ్చెన్నాయుడు

అమరావతి,డిసెంబర్ 31 (వార్తాప్రభ) :రాష్ట్ర ప్రజలందరికీ 2026 నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. నూతన సంవత్సరం ప్రతి కుటుంబానికి ఆరోగ్యం, ఆనందం, శాంతి, అభివృద్ధిని తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి దూరదృష్టి గల నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతోందని మంత్రి అన్నారు. పాలనలో పారదర్శకత, ప్రజల అవసరాలకు ప్రాధాన్యం, సంక్షేమంతో పాటు అభివృద్ధిని సమన్వయం చేస్తూ ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు.

# డెమొక్రటిక్ పి.ఆర్.టి.యు. నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ




విజయవాడ,డిసెంబర్ 31 (వార్తాప్రభ) : డెమొక్రటిక్ పి ఆర్ టి యు ఆంధ్ర ప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం యొక్క 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ వి. విజయ రామ రాజు చే బుధ వారం వారి కార్యాలయం విద్యా భవన్ లో ఆవిష్కరణ జరిగింది.ఈ సందర్భంగా విద్యా శాఖ కమిషనర్ మాట్లాడుతూ రాబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షల లో నూరు శాతం ఫలితాలు సాధించి ప్రభుత్వ పాఠశాల బలోపేతమయ్యేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డెమొక్రటిక్ పి ఆర్ టి యు రాష్ట్ర సంఘ అధ్యక్షులు. డాక్టర్ డి శ్రీను. ప్రధాన కార్యదర్శి పి. వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వినూత్నంగా నూతన సంవత్సర వేడుకలు



గుడివాడ,డిసెంబర్ 31 (వార్తాప్రభ) : స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలలోని విద్యార్థులు నూతన సంవత్సర వేడుకలను వినూత్నంగా వారి దాతృత్వవాన్ని చాటి జరుపుకున్నారు. మొదటి సంవత్సరం బిసిఎ డేటా సైన్స్ విద్యార్థులు మమతా వృద్ధాశ్రమము నందు మరియు పెదపారుపూడిలోని హ్యాపీ హెూం వృద్ధాశ్రమము నందు బియ్యము మరియు పండ్లను పంపిణీ చేసినారు. విద్యార్థులు అక్కడ ఉన్నటువంటి వృద్ధులతో మరియు అనాథ పిల్లలతో కేక్ కటింగ్ నిర్వహించి కాసేపు వారితో సమయము గడిపినారు. ఈ కార్యక్రమానికి కామర్స్ విభాగాధిపతి కసెట్టి శ్రీనివాస్, ఏఐ & డిఎస్ విభాగధిపతి టి.జె. సతీష్చంద్ర అధ్యక్షత వహించినారు. ఇలాంటి సేవ కార్యక్రమం నిర్వహించినందుకు కళాశాల ప్రిన్సిపాల్ చిట్టూరి రవీంద్రబాబు మరియు కళాశాల సిబ్బంది అభినందించారు.

# డీడీ నాగార్జునకు సత్కారం...



కాకినాడ,డిసెంబర్ 31 (వార్తాప్రభ) : కాకినాడ జిల్లా సమాచారశాఖ డిప్యూటీ డైరెక్టర్ బాధ్యతలు నిర్వహించి బుధవారం పదవీ విరమణ చేసిన డి. నాగార్జున ను కాకినాడ చిన్న మధ్య తరహా దినపత్రికల సంఘం పూర్వ అధ్యక్షుడు రాయవరపు ప్రభాకర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి జ్ఞాపిక అందజేశారు.డీడీ నాగార్జున పదవీ విరమణ వీడ్కోలు సభ బుధవారం స్థానిక జిల్లా పరిషత్ కల్యాణ మండపంలో జరిగింది.సుమారు రెండున్నర సంవత్సరాల కాలం డీడీ గా బాధ్యతలు నిర్వహించిన నాగార్జున తమ శాఖ సిబ్బంది, మీడియా ప్రతినిధులతో సామరస్యంగా వ్యవహరించారని, అలాగే ప్రభుత్వ కార్యక్రమాల సమాచారం వేగంగా అందించేందుకు కృషి చేశారని అన్నారు. విశ్రాంత జీవితం సంతోషంగా గడవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పలువురు మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# సాబర్ ఫైప్స్ 2026 క్యాలండర్ ను ఆవిష్కరించిన పుట్టగుంట సతీష్ కుమార్



హనుమాన్ జంక్షన్,డిసెంబర్ 31 (వార్తాప్రభ) : హనుమాన్ జంక్షన్ లో ఆర్ .కే,బోర్ వెల్స్ అధినేత లయన్ మేడికొండ రామకృష్ణ ఆధ్వర్యంలో నూతన సంవత్సర కానుకగా కృష్ణవేణి ఎంటర్ప్రైజెస్ సాబర్ కంపెనీ మరియు సుప్రీం క్యాలెండర్ లను ప్రముఖ పారిశ్రామిక వేత్త,విశ్వ హిందూ పరిషత్ జాతీయ ట్రస్టీ పుట్టగుంట సతీష్ కుమార్ చేతుల మీదుగా బుదవారం ఉదయం హనుమాన్ జంక్షన్ లో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సాబర్, సుప్రీం కంపెనీ వారు ముద్రించిన డైరీ లను కూడా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సాబర్ ఆంధ్ర ప్రదేశ్ మేనేజర్ రాచోటి కృష్ణారావు, బ్రాంచ్ ఏడ్మిన్ మొక్కపాటి నరేంద్ర,స్థానిక ప్రముఖులు అట్లూరి శ్రీనివాస్, నందిశీగ స్వామి, కన్నికంటి రంగారావు,చెరుకూరి రాము,మిక్కిలినేని మురళీ, యలమంచిలి వేంకటేశ్వరరావు,కాకుల శ్రీనివాసరావు,వేగిరెడ్డి నాని, యలమంచిలి శ్రీరామ చంద్ర మూర్తి, చలసాని శ్రీనివాసరావు, ఆర్ కె,సీనియర్ జర్నలిస్ట్ తాడి రంగారావు, నక్కా శాస్త్ర,గుమ్మడి శేషగిరి రావు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి పెద్దలు, రైతులు పత్రికా విలేకరులు పాల్గొన్నారు

# అందరూ ఆరోగ్యంగా సంతోషంగా ఉండాలి

## మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు గద్దల మల్లయ్య



విస్సన్నపేట,డిసెంబర్ 31 (వార్తాప్రభ) : స్థానిక మండల ప్రజలందరికీ ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలును మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గద్దల మల్లయ్య తెలియజేశారు. మండల అభివృద్ధికి అధికారులతో మరియు ప్రజాప్రతినిధులతో చర్చించి సంయుక్త నిర్ణయం తీసుకుంటామన్నారు.



































## వైకుంఠ ఏకాదశి శుభ సందర్భంగా శ్రీవారి సేవలో శాసనసభ్యులు కాగిత



**పెడన,డిసెంబర్ 31 (వార్తాప్రభ) :** వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని కుటుంబ సమేతంగా తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ బుధవారం సతీ సమేతంగా కుటుంబ సభ్యులతో దర్శించుకున్నారుకలియుగ ప్రత్యక్ష దైవం తిరుమలేశుని దివ్య దర్శనంతో మనసుకు అపారమైన శాంతి, ఆనందం లభించింది. శ్రీవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని పెడన నియోజకవర్గం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ కోరుకున్నారు.

## శ్రీశ్రీ హైస్కూల్ లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

- ముఖ్య అతిథులు చేతులు మీదుగా 2026 నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ



**జి.కొండూరు,డిసెంబర్ 31 (వార్తాప్రభ) :** స్థానిక శ్రీశ్రీ హైస్కూల్ లో 2026 నూతన సంవత్సర వేడుకలు స్కూల్ డైరెక్టర్ కొల్లు కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా ఎంపీపీ వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ,ఎంపీడీవో బి.వి.రామకృష్ణ నాయక్, ఐ డి సి డైరెక్టర్ అంకెం ఇందిరా ప్రియదర్శిని, ఏ ఎం సి మాజీ చైర్మన్ వుయ్యూరు వెంకట నరసింహారావు, సబ్ ఇన్స్పెక్టర్ సతీష్ కుమార్, జి.కొండూరు పిఎసిఎస్ చైర్మన్ పజ్జూరు శ్రీనివాసరావు,టీడీపీ జి.కొండూరు గ్రామం అధ్యక్షులు పజ్జూరు విజయ్,టీడీపీ జి.కొండూరు గ్రామం మాజీ అధ్యక్షులు పజ్జూరు వెంకటేశ్వర రావు (బుల్లి) విచ్చేశారు.ఈ సందర్భంగా వారు 2026 నూతన సంవత్సరం క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథు లుగా విచ్చేసిన ప్రతి ఒక్కరిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ఉన్నత విద్యావంతులు ఎదగాలని స్కూల్ డైరెక్టర్ కొల్లు కిరణ్ ఆకాంక్షిం చారు.అనంతరం కరాటేలో బ్లాక్ బెల్ట్ సాధించిన జి.రమ్యశ్రీ అనే విద్యార్థిని ఘనంగా సత్కరించా రు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రమ్య, ప్రిన్సిపాల్ నాగలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## డంపింగ్ యార్డ్ స్థలంలో వైసీపీ నాయకులు ఇచ్చినవి దొంగ పట్టాలా....??

- ఎదురు దాడికి దిగిన టిడిపి నాయకులు



**పెడన,డిసెంబర్ 31 (వార్తాప్రభ) :** పట్టణంలోని డంపింగ్ యార్డ్ లో వైసీపీ నాయకులు దొంగ పట్టాలు ఇచ్చిన బాధితుల తరుపున తాము పోరాటం చేసి వారికి న్యాయం చేస్తామని టిడిపి నాయకులు అన్నారు. కలంకారీ క్లస్టర్ కు భూములు కేటాయింపు విషయంలో వైసీపీ పాలక వర్గం ప్రజలను తప్పుదారి పట్టిస్తుందని వారు ఆరోపించారు. స్థానిక తోటములలోని టిడిపి కార్యాలయంలో పట్టణ టిడిపి నాయకులు బుధ వారం పాత్రికేయులు సమావేశం నిర్వహించారు. ఎన్ని అవాంతరాలు సృష్టించినప్పటికీ తాము పదివేల మందికి ఉపయోగపడే క్లస్టర్ ను ఏర్పాటు చేసి తీరుతామని వారు అన్నారు. కలంకారీ కార్మికుల సంక్షే మాన్ని దృష్టిలో పెట్టుకొని సీఎం డిప్యూటీ సీఎంలు క్లస్టర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్ ను ఆదేశించినట్లుగా నాయకులు తెలిపారు. ఆ మేరకు కలెక్టర్ స్పందించి పట్టణంలో నిరుపయోగంగా ఉన్న నాలుగు ఖాళీ స్థలాలను ఎంపిక చేసారని తెలిపారు. ఈ పని సజావుగా జరిగితే టిడిపికి మంచి పేరు వస్తుందని వైసీపీ నాయకులు అసూయపడి భూముల కేటాయింపును వ్యతిరేకిస్తూ కౌన్సిల్లో తీర్మానం చేయడమే కాక ప్రభుత్వానికి తప్పుడు సమాచారం పంపారని అన్నారు. క్లస్టర్ భూములు కేటాయించవద్దని ప్రభుత్వం సూచించలేదని తగిన విచారణ జరిపి నిర్ణయం తీసుకోవాలని మాత్రమే చెప్పిందని వివరణ ఇచ్చారు. గతంలో టూరిజం శాఖకు కేటాయించిన భూమిని తీసుకునేందుకు ఆ శాఖ అనుమతి అవసరమని ప్రభుత్వం చెప్పిందన్నారు. శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ సహకారంతో కార్మికుల ఉపాధి కి ఉపయోగపడే క్లస్టర్ను సాధించి తీరుతామని నాయకులు మరోసారి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యక్కల శ్యామలయ్య యర్రా రాజా పరసా జితేంద్ర కమ్మగంటి వెంకటేశ్వరరావు ఎలిగట్ల ప్రసాద్ తమ్మ భీమయ్య సులేమాన్ సేనాపతి అజయ్

## విజయానంద డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా



**పెడన,డిసెంబర్ 31 (వార్తాప్రభ) :** యువత మారుతున్న కంపెనీల అవసరాలకు అనుగుణంగా స్కిల్ సెట్ పెంపొందించుకోవాలని జిల్లా స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ డాక్టర్ పి నరేష్ కుమార్ తెలిపారు పెడన పట్టణ విజయనంద డిగ్రీ కళాశాల ఏపీ ఎస్ ఎస్ డి సి సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన జాబ్ మేళాలో ఆయన మాట్లాడారు. యువత మొదట వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఎక్కడ అవకాశం వ చ్చిన వచ్చినా ఉద్యోగంలో చేరే విధంగా ఉండాలని సూచించారు. చిన్న ఉద్యోగమే కదా అని నిర్లక్ష్యం చేయటం తగదని తగదని అన్నారు. చిన్న ఉద్యోగంలో చేరినప్పటికీ అనుభవం సాధించడం ద్వారా ఉన్నత ఉద్యోగాల్లోకి ఎదగాలని సూచించారు. జాబ్ మేళాలో మొత్తం టెన్త్ నుంచి పీజీ పాలిటెక్నిక్ బీటెక్ చదివిన 108 మంది అభ్యర్థులు పాల్గొనగా వీరులు 63 మంది షార్ట్ లిస్ట్ అయ్యారు. 23 మంది తర్వాత లెవెల్కు అర్హత సాధించారు. జిల్లా ప్రాంగణ ఎంపికల అధికారి టి మధు విజనంద డిగ్రీ కళాశాల సెక్రటరీ కే జ్యోతి రాజు ప్రిన్సిపల్ టీ మధుసూదన్ రావు డైరెక్టర్ వి విద్యాధర్ ఆయా కంపెనీల హెచ్ఆర్ మేనేజర్లు ప్రతినిధులు ఏపీ ఎస్ ఎస్ డీసీ వుద్యో గు లు పాల్గొన్నారు..

## శ్రీ వాసవి విద్యార్థులకు పతకాల పంట



**పెడన,డిసెంబర్ 31 (వార్తాప్రభ) :** నందమూరు గ్రామంలోని శ్రీ వాసవి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు పతకాల పంట పండింది. కళాశాలకు చెందిన విద్యార్థులు ఐ పి ఎస్ జి ఎమ్ 2025 లో పతకాలు సాధించారు. డిసెంబర్ 29 30 తారీఖుల్లో విజయ-వాడలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జరిగిన ఐ పి ఎస్ జి ఎమ్ రీజినల్ మీట్ లోవివిధ విభాగలలో ఈ ఘనత సాధించారు. జనవరిలో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలకు వీరు అర్హత సాధించారని ప్రిన్సిపాల్ ఎన్ వి కె ప్రసాద్ తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థులను కళాశాల చైర్మన్ గుడివాడ ప్రసాద్ సెక్రటరీ తాడేపల్లి మెహర్ బాబా రెస్పాండెంట్ కాకి కుమార్ బాబు డైరెక్టర్ లు దోసపాటి బాబా తమ్మన సాయి పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్వికె ప్రసాద్ అధ్యాపక అధ్యాపకేతల సిబ్బంది అభినందించారు

## లబ్ధిదారులకు లెటర్ ఆఫ్ క్రెడిట్ లను అందజేసిన ఎమ్మెల్యే కృష్ణప్రసాదు





**మైలవరం,డిసెంబర్ 31 (వార్తాప్రభ) :** ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన లెటర్ ఆఫ్ క్రెడిట్ లను స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాదు మైలవరం పట్టణంలోని తమ కార్యాలయంలో బుధవారం లబ్దిదారులకు అందజేశారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటివరకు మైలవరం నియోజకవర్గంలోని 1420 మంది లబ్ధిదారులకు రూ.12 కోట్ల ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరైనట్లు ఎమ్మెల్యే తెలిపారు.


**పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రలు అందజేత:** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మైలవరం పట్టణంలోని పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రలు,స్వీట్స్ ను ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ బుధవారం అందజేశారు.వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పారిశుద్ధ్య కార్మికులు అమూల్యమైన సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. వారంతా సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188

# ఘనంగా ముగిసిన మూడు రోజుల టెక్ జైట్ - 2025



నూజివీడు: డిసెంబర్ 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)నూతన సంవత్సరంలో జ్ఞానం, విజ్ఞానంతో ఆర్జీయూకేటీ విద్యార్థులు అడుగుపెట్టారు. ఆర్జీయూకేటీ నూజివీడు క్యాంపస్‌లో నిర్వహించిన వార్షిక సాంకేతిక–సాంస్కృతిక మహోత్సవం టెక్ జైట్ 2025 (క్వాంటం టెక్నాలజీస్ 2.0) మూడు రోజుల పాటు అదుతేంగా సాగి, మూడో రోజు ఘనంగా ముగిసింది. ఇదే టెక్ జైట్–2025 చివరి రోజు కావడంతో క్యాంపస్ అంతటా ప్రత్యేక ఉత్సాహం, ఉల్లాస వాతావరణం నెలకొంది. చివరి రోజు కార్యక్రమాల్లో భాగంగా ఉదయం శాక్ ఆడిటోరియంలో ప్రముఖ అతిథుల ఉపన్యాసాలతో విద్యార్థులకు విజ్ఞానంతో పాటు ప్రేరణనూ అందించాయి. ముందుగా యువ ఆవిష్కర్త, పారిశ్రామికవేత్త, గిన్నిస్ వరల్డ్ రికార్డు హోల్డర్ టెనిత్ ఆదిత్య విద్యార్థులతో మాట్లాడుతూ, నూతన ఆలోచనలు, ఆవిష్కరణల ప్రాముఖ్యతను వివరించారు. ఆ



తర్వాత ఉబర్ లీడర్, మాజీ మింత్ర, డైరెక్టర్, స్నాప్ డీల్ అనుభవం కలిగిన, ఐఐటీ రూర్కీ అలుమ్ని వేణు నర్రా "బిల్డ్ ఫర్ స్కేల్" అంశంపై ప్రసంగిస్తూ, పరిశ్రమ అవసరాలు, విద్యార్థులు ఎలా సిద్ధమవ్వాలో విలువైన సూచనలు అందించారు. ఈ ప్రసంగాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచాయి. అదే రోజు సాయంత్రం భాగంలో కేరళ నుంచి ప్రత్యేకంగా వచ్చిన ప్రొఫెషనల్ కళాకారుల చేత నిర్వహించిన సంప్రదాయ కేరళ డ్రమ్స్ ప్రదర్శన అందరినీ మంత్రముగ్ధులను చేసింది. తాళాల నాదాలతో మార్మోగిన క్యాంపస్, ఉత్సవ వాతావరణంతో నిండిపోయింది. ఈ ప్రదర్శనకు విద్యార్థులు, అధ్యాపకులు పెద్ద ఎత్తున స్పందించారు. అనంతరం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. మూడు రోజుల టెక్ జైట్ వేడుకలను విజయవంతంగా ముగించుకుని, విద్యార్థులు ఆనందోత్సాహాలతో పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ, జ్ఞానం, విద్య, విజ్ఞానంతో మరో కొత్త సంవత్సరంలోకి గౌరవంగా అడుగుపెట్టారు. సంగీతం, సంబరాలు, ఆనంద క్షణాలతో చివరి రోజు మరింత ప్రత్యేకంగా నిలిచింది. ఈ సందర్భంగా కార్యక్రమాలను పరిశీలించిన ఆర్జీయూకేటీ నూజివీడు డైరెక్టర్ డా. అమరేంద్ర కుమార్ సంద్ర టెక్ జైట్–2025 మూడు రోజుల వేడుకలు అత్యంత క్రమబద్ధంగా, విజ్ఞానభరితంగా నిర్వహించబడినట్లు పేర్కొంటూ, విద్యార్థులు కేవలం సాంకేతిక నైపుణ్యాలకే కాకుండా జీవన విలువలు, ఆలోచనా శక్తిని కూడా పెంపొందించుకోవాలని తన విలువైన మాటలతో సూచించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన విద్యార్థులు, నిర్వాహక బృందం, అధ్యాపకులను హృదయపూర్వకంగా అభినందించారు. ఈ విధంగా టెక్ జైట్–2025 మూడు రోజుల వేడుకలు విజ్ఞానం, సాంకేతికత, సాంస్కృతిక విలువల సమ్మేళనంగా నిలిచి విజయవంతంగా ముగిశాయి. రిజిస్ట్రార్ మరియు నూజివీడు క్యాంపస్ డైరెక్టర్ ఆచార్య సంద్ర అమరేంద్ర కుమార్, ఈ.ఐ.టీ.పి. డీన్ శ్యామ్, పరిపాలనాధికారి డా. లక్ష్మణరావు, డీన్ అకడమిక్స్ డా. ఎస్. చిరంజీవి, ఈసీఈ శాఖాధిపతి వినోద్ ఇంకా ఇతర విభాగాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# సిద్ధార్థ విద్యాలయంలో ఘనంగా సిద్ధి ఎలిఫిన్స్ మీట్ నిర్వహణ

హనుమాన్ జంక్షన్, డిసెంబర్ 31(వార్తాప్రభ) హనుమాన్ జంక్షన్ బాపులపాడు లోని సిద్ధార్థ విద్యాలయంలో ఘనంగా సిద్వి ఎలిఫిన్స్ స్పోర్ట్స్ మీట్ నిర్వహించడం జరిగింది. ప్రతి సంవత్సరం జరుపుకునే విధంగానే 2025 సంవత్సరంలో కూడా ఈ కార్యక్రమాన్ని చాలా ప్రత్యేకంగా శ్రద్ధతో నర్సరీ నుంచి ఎల్కేజీ యూకేజీ పిల్లలకు స్పోర్ట్స్ మీట్స్ నిర్వహించి వారికి ప్రత్యేకమైనటువంటి ప్రైజులు ఇచ్చి తల్లిదండ్రులు కూడా పిలిపించి తల్లిదండ్రులు మధ్యలో పిల్లల యొక్క విధివిధానాల్ని గురించి మాట్లాడుతూ పిల్లల్ని తీసుకోవాల్సిన జాగ్రత్తలు గానీ తర్వాత పిల్లలు అనుసరించాల్సినటువంటి క్రమశిక్షణ నిర్వహణ అంతా కూడా ఈ కార్యక్రమంలో చాలా ప్రత్యేకంగా చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా పిల్లల యొక్క తల్లిదండ్రులకు పిల్లలకు ప్రత్యేకంగా స్పోర్ట్స్ నిర్వహించి వారిలో ప్రత్యేకమైనటువంటి ఉత్తేజాన్ని క్రియేట్ చేసి సంతోషాన్ని వ్యక్తపరిచే విధంగా ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోనేరు సిద్ధార్థ సిద్ధార్థ విద్యా సంస్థల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అయినటువంటి కోనేరు సిద్ధార్థ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రావటం అలాగే ప్రత్యేక అతిథిగా హనుమాన్ జంక్షన్ లోని మెడివ్యాల్లి హాస్పిటల్ ప్రముఖ డాక్టర్ అయినటువంటి పంచకర్ల సుధ ఇ ఎన్ టి,సర్జన్ ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా విచ్చేశారు .ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు, వీరమాచినేని ధనలక్ష్మి లోయర్ సెక్షన్ ఇన్చార్జి శ్రీదేవి వీరు ప్రత్యేకంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తూ పిల్లలకి డ్రిల్ తో పాటు మార్చిగ్ ,మరియు కొన్ని ప్రత్యేకమైనటువంటి డాన్స్ కార్యక్రమాలు అలాగే ప్రత్యేకమైనటువంటి పద్ధతిలో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అయినటువంటి కోనేరు సిద్ధార్థ మాట్లాడుతూ తల్లిదండ్రులు ఏ రకమైనటువంటి జాగ్రత్తలు పిల్లల విషయంలో తీసుకోవాలో ఆయన



ప్రత్యేకంగా చెప్పడం జరిగింది అలాగే వారు ప్రవర్తనలో వచ్చేటువంటి మార్పుల్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తే వాళ్ళు ఒక ప్రత్యేకంగా తీసుకోవలసినటువంటి జాగ్రత్తలు మనం తల్లిదండ్రులుగా తీసుకోవచ్చు అని చెప్పడం జరిగింది పిల్లలు ఎప్పుడూ కూడా రకరకాల అయినటువంటి పరిణామాలు చెందుతూ ఉంటారు చిన్న పిల్లలు కాబట్టి ఏ రకంగా వాళ్ళు మాట్లాడుతున్నారు వాళ్ళ బిహేవియర్ ఎరకంగా ఉంది వాళ్ళ విధానం ఏ రకంగా ఉందనేది ప్రత్యేకంగా అబ్జర్వేషన్ చేయవలసినటువంటి బాధ్యత తల్లిదండ్రుల మీద ఉన్నదని ప్రత్యేకంగా చెప్పడం జరిగింది. అలాగే ప్రత్యేక అతిథి అయినటువంటి డా పంచకర్ల సుధా మాట్లాడుతూ ఆమె పిల్లలు పట్ల తీసుకోవాల్సిన శ్రద్ధ ఆహార నియమాలు గాని తర్వాత వాళ్ళు ఉన్నటువంటి లక్షణాలను బట్టి ఎటువంటి నిర?యాలు తీసుకోవాలి. వాళ్ళు మాట్లాడే విధానం బట్టి నడకని బట్టి గాని తర్వాత వాళ్లు ఉన్నటువంటి శారీరిక పరిస్థితులన్నిటిని గమనిస్తూ తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకున్నట్లయితే పిల్లలు చాలా ఆరోగ్యంగా పెరగటానికి అవకాశం ఉంటుందని చెప్పి మాట్లాడుతూ అలాగే ఏ ఇబ్బంది కలగకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి ఎలా చేయాలి ఏంటనేది చాలా ప్రత్యేకంగా ఈ తల్లిదండ్రులతో మాట్లాడినట్టుగా స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు వీరమాచినేని ధనలక్ష్మి తెలియజేశారు తర్వాత స్కూల్ ప్రధానోపాధ్యాయులు అయినటువంటి వీరమాచినేని ధనలక్ష్మి మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుంచి సిద్వి ఎలిఫిన్స్ స్పోర్ట్స్ మీట్ అనేటువంటి ఈ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నట్టుగా ఆమె తెలియజేశారు ఈ కార్యక్రమంలో చాలా ప్రత్యేకంగా పిల్లలకు పిల్లలకు ఉన్నటువంటి ఆటలు పాటల్లో మీద శ్రద్ధ వహిస్తూ చదువుతోపాటు వాళ్ళ ఆటలు పాటలు శారీరక వ్యాయామాలు కూడా ఎంతో అవసరం అని చెప్పి ప్రతిరోజు ప్రత్యేకమైనటువంటి శ్రద్ధతో చిన్నపిల్లలకు వాళ్లకు ఉన్నటువంటి ఫిసికల్ డైరెక్టర్స్ ద్వారా ప్రత్యేకంగా ఆటలు పాటలతో పాటు ప్రత్యేకమైన డాన్సులు కూడా నేర్పిస్తూ పిల్లల్ని ఉత్తేజ పరుస్తూ ఒక ప్రత్యేకమైన అంశంగా తీసుకొని విద్యావిధానాన్ని కొనసాగించడం జరుగుతుందని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ వ్యాయామ ఉపాధ్యాయులు సాయిప్రసాద్ ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని పిల్లలకి డాన్స్ కార్యక్రమాలు నిర్వహించి ఆయన పిల్లలకి ఎంతో ఆనందదాయకమైనటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ మంచిగా పిల్లలతో మమేకమవుతూ చక్కగా వారికి ప్రతిరోజు వ్యాయామము తర్వాత మంచి ఆటల ఆయన ద్వారా తో పిల్లలకు మేలు జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు మరియు పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు శ్రేయోభిలాషులు అందరూ కూడా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినట్లుగా స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి వీరమాచినేని ధనలక్ష్మి తెలియజేశారు.

## తుమ్మలపల్లికి అభినందనలు తెలిపిన టిడిపి జిల్లా నేత గురుమూర్తి



కంకిపాడు/ పెనమలూరు డిసెంబర్ (వార్త ప్రభ ప్రతినిధి)మండల కేంద్రమైన కంకిపాడులో ఇటీవల పార్లమెంటు టిడిపి అధికారి ప్రతినిధిగా ఎంపికైన తుమ్మలపల్లి హరిక ృష్ణ నానివిజయవాడ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షుడు గా ఎన్నికైన వీరంకి గురుమూర్తి ఈ రోజు తుమ్మలపల్లి హరిక ృష్ణ కార్యాలయంలో కలసి అభినందనలు తెలిపారు. నూతన మచిలీపట్నం పార్లమెంటు అధ్యక్షుడు వీరంకి గురుమూర్తి ని తుమ్మలపల్లి హరిక ృష్ణ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంకిపాడు గ్రామ పార్టీ అధ్యక్షుడు చిట్టూరి నాగేశ్వరరావు, ప్రొద్దుటూరు ఈడా కోటేశ్వరరావు, ప్రొద్దుటూరు గ్రామ ఉపాధ్యక్షుడు ఈడా రాంబాబు, పెనమలూరు నియోజకవర్గ ఐటిడిపి నాయకులు తిరువీదుల సతీష్ ,యూనిట్ ఇంచార్జ్ వీరంకి శ్యామ్ ,షేక్ బాజీ, పలగాని శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## డి పి ఆర్ టి యు క్యాలెండర్ డైరీ ఆవిష్కరించిన మండల అధికారులు



విస్సన్నపేట డిసెంబర్ 31 :(వార్తా ప్రభ ప్రతినిధి) స్థానిక మండల కేంద్రంలో డి పి ఆర్ టి యు రాష్ట్ర అధ్యక్షులు డి శ్రీను సారధ్యంలో ఎంపీడీవో చిన్న రాట్నాలు, మండల విద్యాశాఖ అధికారి శంకరరావులు డి పి ఆర్ టి . అనంతరం రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ తమ యూనియన్ ఉపాధ్యాయ సమస్యల పై నిత్యం పోరటం చేస్తూనే, ప్రభుత్వ పాఠశాలల బలోపేతంకు అహర్నిశలు క ృషి చేస్తుంది అని ఆయన తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శ్రీరామమూర్తి, కె నరసింహారావు. రాష్ట్ర అధ్యక్షులు పెండెం వెంకట రామక ృష?, ఆర్ వి ఎస్ శోభన బాబు, కొండ రాజ్ కుమార్, పీవీ అనిల్ కుమార్, కె చంద్రశేఖర్, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఎకో స్పేస్ లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



విజయవాడ, డిసెంబర్ 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)నగరంలోని పటమట శాంతినగర్ ఎకో స్పేస్ అపార్ట్‌మెంట్స్‌లో బుధవారం రాత్రి నూతన సంవత్సరం వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు. అపార్ట్‌మెంట్ వాసులు కుటుంబ సభ్యులతో కలిసి అర్ధరాత్రి 12 గంటలకు కేక్ కట్ చేసి 2026 కొత్త సంవత్సరానికి ఘన స్వాగతం పలికారు. 2025 సంవత్సరానికి భారంగా వీడ్కోలు పలికారు. వేడుకల సందర్భంగా చిన్నారులు, మహిళల న ృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వేడుక కోసం పిల్లలు, పెద్దలు న ృత్య దర్శకుల పర్యవేక్షణలో ప్రత్యేక శిక్షణ పొందగా, నిపుణుల స్థాయిలో ప్రదర్శనలు సాగాయి. పిల్లలు చేసిన న ృత్య ప్రదర్శనలు అందరినీ అలరించగా, మహిళల సాంస్క ృతిక న ృత్యాలు వేడుకలకు మరింత శోభను చేకూర్చాయి. యువతీ యువకులు పాటలు, ఆటపాటలతో వేడుకల్లో ఉత్సాహం నింపారు. అపార్ట్‌మెంట్ ప్రాంగణం ప్రత్యేకంగా అలంకరించిన వేదిక, విద్యుత్ దీపాల అలంకరణతో కళకళలాడగా, నివాసితులు పరస్పరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పెద్దలు మాట్లాడుతూ, కొత్త సంవత్సరం అందరికీ ఆరోగ్యం, ఆనందం, సుఖసమ ృద్ధులు అందించాలని ఆకాంక్షించారు. అపార్ట్‌మెంట్ వాసుల మధ్య ఐక్యత, స్నేహబంధం మరింత బలపడేలా ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని నిర్వాహకులు లక్ష్మి నారాయణ, ప్రభాకర రావు, ఆంజనేయులు, కవిత, రమాదేవి , జయరాణి తెలిపారు.

# అలరించిన సంగీత విభావరి.

కాకినాడ : డిసెంబర్ 31 :(వార్తా ప్రభ ప్రతినిధి) బాల భవన్ సారథ్యములో మాస్టర్ సంగీత సవ్యసాచి వయోలిన్ విష్ణుభట్ల శ్రీరామచంద్రమూర్తి మరియు మ ృదంగం వారణాసి శ్రీనివాస్ సంగీతం సారథ్యం వహించారు. సత్కళావహినీలో ధనుర్ మాస ఉత్సవాలలో భాగంగా 56 వార్షికోత్సవం సందర్భంగా అవకాశం వ్యవస్థాపకులు ఈ వి క ృష్ణాచార్యులు యిచ్చారు బాల భవన్ విద్యార్థిని విద్యార్థులు పాడి సంగీతముతో అలరించినారు. తురగా సూర్య అపర? సౌమ్య ఆలపించిన అన్నమాచార్య కీర్తనలకు తల్లి తండ్రులు తురగా సత్య సాయి సుబ్బారావు, సుందర రామలక్ష్మి. అక్క తురగా శేష సాహితీ మరియు తాత బామ్మా తురగా సూర్యారావు,తురగా శేషు కుమారి, సాహితీ లకు అభినందనలు తెలిపారు



# పర్యాటకులకు భూతల స్వర్గధామంగా ములుగు జిల్లా ప్రకృతి అందాలు.

ములుగు,డిసెంబర్ 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)ములుగు జిల్లా పర్యాటకులకు భూతల స్వర్గధామంగా ఉందని, సహజ సిద్ధ ప్రక ృతి అందాలు, భక్తి – ఆనందం – ఆహ్లాదం తో పాటు చారిత్రాత్మక నేపథ్యం కలిగిన పర్యాటక ప్రదేశాలు నెలవై ఉన్నాయని, ములుగు జిల్లా పర్యాటక అందాలను చూడటానికి వచ్చే పర్యాటకులకు సాదర ఆహ్వానం పలుకుతున్నాం అని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివ ృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. బుధవారం తాడ్వాయి మండల కేంద్రంలో ఎకో టూరిజం ఏటూరు నాగారం వైల్డ్ లైఫ్ లోని తాడ్వాయి వైల్డ్ లైఫ్ మేనేజ్మెంట్ రేంజ్ , తాడ్వాయి హాట్స్, రెండు సఫారీ వాహనాలను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివ ృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్, డి.ఎఫ్.ఓ. రాహుల్ కిషన్ జాదవ్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా తాడ్వాయి హాట్స్ ఆవరణలో ఉన్నటువంటి వివిధ జాతులకు చెందిన వ ృక్షాల గూర్చి, అరుదైన జాతుల వ ృక్షాల గురించి వాటి ప్రయోజనాల గురించి పూర్తి వివరాలను మంత్రి సీతక్క కు డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్ వివరించారు. అనంతరం మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పి సధీర్ రామ్ నాథ్ కేకన్, డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్ ,గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో కలిసి సఫారీ వాహనంలో తాడ్వాయి వైల్డ్ లైఫ్ రేంజ్ సుమారు 7 కిలోమీటర్ల మేర పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశాల మేరకు ఫారెస్ట్ అధికారుల ఆధ్వర్యంలో ఎకో టూరిజం ఏటూరు నాగారం వైల్డ్ లైఫ్ లోని తాడ్వాయి వైల్డ్ లైఫ్ మేనేజ్మెంట్ రేంజ్ లోని తాడ్వాయి హాట్స్ ను ఆధునీకరణంగా సుందరీకరించి ప్రక ృతి పర్యాటకులకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని అన్నారు. తాడ్వాయి వైల్డ్ లైఫ్ మేనేజ్మెంట్ రేంజ్ పరిధిలోని తాడ్వాయి మండల కేంద్రంలో జాతీయ రహదారికి పక్కన 6 హాట్స్ ను, 18 కిలోమీటర్లు మేర సఫారీ చేయడానికి 2 సఫారీ వాహనాలను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ములుగు జిల్లా పేరు చెప్పగానే ఎంతోమంది పర్యాటకులకు ఆనందాన్ని ఆహ్లాదాన్ని భక్తితో పాటు చారిత్రాత్మక నేపథ్యం కలిగిన పర్యాటక ప్రదేశాలు గుర్తుకు వస్తాయని అన్నారు. పర్యాటకులు భక్తులు ములుగు ప్రాంతానికి రావడంతోనే ఆది దేవత ఘట్టమ్మ తల్లిని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తుందని, ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం ప్రపంచ పర్యాటకులను సైతం ఆకట్టుకుంటుందని తెలిపారు.

## మున్నూరు కాపు సంఘం నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ



హైదరాబాద్:డిసెంబర్ 31 :(వార్తా ప్రభ ప్రతినిధి) మల్కాజ్ గిరి మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన సంవత్సరం క్యాలెండర్ ను బుధవారం మిర్జాల్‌గూడ లో గల ఎస్వీ కన్వెన్షన్ హాల్లో మున్నూరు కాపు సంఘం ప్రతినిధి ఆదం విజయ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆదం విజయ్ కుమార్ మాట్లాడుతూ మున్నూరు కాపులు అన్ని రంగాలలో రాణించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం మల్కాజ్ గిరి అధ్యక్షులు గుండా నిరంజన్, ప్రధాన కార్యదర్శి శశాంక్, రాములు, జ్ఞానేశ్వర్, మల్లికార్జున్, తోట క ృష? ,సిరిగిరి రాజు, శ్రీకాంత్, రఘువీర్, నరేష్, గుండా నరేందర్, శశికాంత్, మధు, హరీష్ ,కిషోర్, శశికాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫారుఖ్ సుబ్లీకి ఘన సత్కారం



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 31(వార్తా ప్రభ ప్రతినిధి):రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ జనాబ్ మొహమ్మద్ ఫరూఖ్ షుబ్లీని ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ మిర్జా ముక్తార్ అలీ, పీఆర్టీయూ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షుడు మహమ్మద్ ఇరానే పాషా గజమాలతో సత్కరించారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ స్వరో?త్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ ముక్తార్ అలీ మాట్లాడుతూ రాష్ట్రంలోని ఉర్దూ పాఠశాలలకు పూర్వ వైభవం తీసుకురావాలని కోరారు. పీఆర్టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఇరానే పాషా మాట్లాడుతూ ఉర్దూ పాఠశాలలు, ఉర్దూ ఉపాధ్యాయుల అభ్యున్నతికి క ృషి చేయాలన్నారు. ఉర్దూ భాష అభివ ృద్ధికి ఉర్దూ ఉపాధ్యాయులు సహాయ సహకారాలు అందిస్తారని చెప్పారు.

హిందూ సోదరులారా కదలిరండి...!

## జనవరి 4న హిందూ సమ్మేళనం జయప్రదం చేద్దాం

**సనాతన ధర్మ పరిరక్షకులు చెరుకుమల్లి సురేష్**



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 31(వార్తా ప్రభ ప్రతినిధి):హిందువుల ఐక్యతతోనే దేశ రక్షణ సాధ్యమని, ఇబ్రహీంపట్నం ఎన్టీటీపీఎస్ ఏ కాలనీ క్రీడా మైదానంలో జనవరి 4 న జరిగే హిందూ సమ్మేళనానికి భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు సనాతన ధర్మ పరిరక్షకులు చెరుకుమల్లి సురేష్.ఆర్ఎస్ఎస్ వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా హిందూ సమాజంలో గౌరవభావం, ఏకాత్మతా పెంపొందించేందుకు ఈ సమ్మేళనం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ మహా సమ్మేళనానికి ముఖ్య అతిథిగా ట్రూత్ వివేకానంద ట్రస్ట్ వ్యవస్థాపకుడు శ్రీ శ్రీ శ్రీ వివేకానంద స్వామిజీ, బీజేపీ రాష్ట్ర కార్యాలయ కార్యదర్శి బి.ఎల్.ఎన్. పవన్ హాజరవుతారని చెప్పారు. హిందూ సమాజం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అనంతరం హిందూ సమ్మేళనం కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సమ్మేళన నిర్వహణ సమితి సభ్యులు చెరుకుమల్లి సురేష్, టి.వి.రాంబాబు, ప్రసాద్ స్వామి, తమ్మినేని మాధురి, దాము భవాని, కె.యుగంధర్, వెంకట రమణ, సారధి తదితరులు పాల్గొన్నారు.

## అనాసాగరంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

***నూతన సంవత్సరం సందర్భంగా ముందుగానే పెన్షన్ల పంపిణీ చేసిన కూటమి ప్రభుత్వం***



నందిగామ డిసెంబర్ 31 (వార్తా ప్రభ): రాష్ట్ర వ్యాప్తంగా 63.12 లక్షల మందికి బుధవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కింద రూ.2,743 కోట్ల రూపాయలు పంపిణీ చేశారు. అందులో భాగంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆదేశాల మేరకు నందిగామ మున్సిపాలిటీ పరిధిలోని అనాసాగరం 19వ వార్డ్ పరిధిలో పెన్షన్స్ సచివాలయం సిబ్బందితో కలిసి లబ్ధిదారులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనాసాగరం టీడీపీ నాయకులు దుగ్గిదేవి గోపి కృష్ణ టీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ గుండాల పుష్పావతి గారు ,20వార్డ్ కౌన్సిలర్ తాటి వెంకటక ృష్ణ జనసేన నాయకులు కొట్టె బద్రి ,రామిరెడ్డి రమేష్ , ఆది గోపీక ృష్ణతదితరులు పాల్గొన్నారు.